# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 281 | మంగళవారం 07-10-2025 | పేజీలు : 12 | వెల-3


## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి



అస్వస్థతతో ఆసుపత్రిలో చేరి
ఇటీవల డిశ్చార్జ్ అయిన ఖర్గే
గుండె వేగం తగ్గకుండా పేస్ మేకర్
ఇంప్లాంట్ సర్జరీ చేసిన వైద్యులు
బెంగళూరుకు వెళ్లి ఖర్గేను
పరామర్శించిన రేవంత్ రెడ్డి 2లో

## సీజేఐపై బూటుతో దాడికి యత్నం... ప్రధాని మోదీ స్పందన



సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్
గవాయ్‌పై దాడికి విఫలయత్నం
న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు
విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి
వెంటనే అడ్డుకుని బయటకు
తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది
ఘటనను తీవ్రంగా ఖండించిన
ప్రధాని మోదీ 2లో

## జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు: అనిత



2లో ప్రజారోగ్యంపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్న అనిత
కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థులకు పరామర్శ
విద్యార్థుల అస్వస్థతపై విచారణకు నిపుణుల కమిటీ వేశామని వెల్లడి




## ఏపీలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు భేష్

2లో

పేదరిక నిర్మూలనకు
'పీ4' అద్భుతంగా ఉంది
రాజస్థాన్ ప్రణాళికశాఖ
ముఖ్య కార్యదర్శి ప్రశంస




## రాష్ట్రంలో అమెరికా దిగ్గజ ఫార్మా కంపెనీ ఎలి లిల్లీ పెట్టుబడులు

**రూ.8,800 కోట్లు** 2లో

దేశంలోనే ఆ కంపెనీ తొలి తయారీ
కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటుకు సిద్ధం
సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల చర్చలు
వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు
త్వరలోనే నియామకాలు: కంపెనీ ప్రకటన
తెలంగాణకు ఇది ఒక గర్వకారణం
ఫార్మా కంపెనీలను ప్రోత్సహించేలా
ప్రభుత్వ విధానం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఉద్యోగులను మోసం చేశారు ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు



ఉద్యోగుల విషయంలో
కూటమి ప్రభుత్వం మోసం
చేస్తోందని జగన్ ఆరోపణ
ఎన్నికల హామీలను
విస్మరించారంటూ తీవ్ర
విమర్శలు 2లో



## రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

టాటా గ్రూప్ చైర్మన్
చంద్రశేఖరన్‌కు లోకేశ్ ఆహ్వానం
అన్ని రంగాల్లోనూ
పెట్టుబడులు పెట్టండి
ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్
ఇన్‌ఫ్రా అభివృద్ధిలో
పాలుపంచుకోండి
రూఫ్‌టాప్ సోలార్
అభివృద్ధిలో కూడా
విశాఖలో టాటాఎలెక్సీ
సెంటర్ పెట్టండి
శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ వాహన
విడిభాగాల యూనిట్ల
స్థాపనను పరిశీలించండి
భూమి, వసతులు కల్పిస్తాం..
లోకేశ్ హామీ
పలువురు ఇతర 2లో
పారిశ్రామికవేత్తలతోనూ వరుస
భేటీలు.. పెట్టుబడులకు ఆహ్వానం




## మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

వివరాలు 2లో

దేశాన్ని శుభ్రపరుస్తున్న దేశభక్తులు మీరు
స్వచ్ఛ విజేతలకు పాదాభివందనాలు: సీఎం చంద్రబాబు
స్వచ్ఛాంధ్ర సాకారంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
ఇక ఏటా స్వఛ్ఛ అవార్డులు
సంజీవని ద్వారా కుటుంబానికి కోటి బీమా
పరిశుభ్రత అందరి బాధ్యత.. అవార్డుల
ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు వెల్లడి



## రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం

2019లో నేను ఓడినప్పుడు జస్టిస్
గోపాలగౌడ అండగా ఉన్నారు..
ఎంతో ధైర్యం చెప్పారు
సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.
గోపాలగౌడ పుట్టినరోజు వేడుకల్లో
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 2లో

ఇరుగు, పొరుగు రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రాల మధ్య సరిహద్దులు కేవలం కొన్ని నియంత్రణలకు మాత్రమేనని తెలిపారు. మానవత్వానికి, మనోభావాలకు సరిహద్దులు ఉండవని వ్యాఖ్యానించారు. చిక్కబళ్లాపుర జిల్లా చింతామణిలో సోమవారం జరిగిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలగౌడ 75వ పుట్టినరోజు వేడుకలకు ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా వేలాది మంది అభిమానులను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ప్రసంగించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన జస్టిస్ గోపాలగౌడ.. పేద వర్గాలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో న్యాయవాద వృత్తిని చేపట్టి, సుప్రీం కోర్టు న్యాయమూర్తి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఓ వైద్యుడి నిర్లక్ష్యానికి గురైన బాధితులకు ఏకంగా రూ.6 కోట్ల పరిహారం

# మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

స్వచ్ఛాంధ్ర అవార్డులకు ఎంపికైన విజేతలంతా ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశాన్ని శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులంతా దేశభక్తులేనని స్పషటం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధ్యం కాకుండా స్వరా?ంధ్ర సాధన వీలు కాదని వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జై స్వఛ్ సేవక్....అంటూ నినదిస్తూ..సభలోని వారందరితో జై కొట్టించారు. "ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికవీరులు ఉగ్రవాదులను ఏరివేశారు. ఆరోగ్యాన్ని పణం పెట్టి పనిచేసే పారిశుధ్య కార్మికులు కూడా అలాంటి వీరులే. స్వఛ్ కార్మికులందరికీ ఈ వేదికనుంచి పాదాభివందనం చేస్తున్నాను. మహాత్ముడు స్వఛతను దైవత్వంతో పోల్చారు. మన ప్రాంతాలు, పరిసరాలు ఇంత స్వఛ్ఛగా ఉన్నాయంటే అందుకు పారిశుధ్య కార్మికులే కారణం. వారు లేకపోతే స్వఛ్ ఉద్యమమే లేదు. సూర్యుడు ప్రతిరోజు కాస్త అటు ఇటుగా అయినా ఉదయిస్తాడేమోగానీ, తెల్లవారుజాము 4 గంటలకల్లా వీరు పని మొదలుపెడతారు. వారి రుణం తీర్చుకోలేం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక ఏటా స్వఛ్ అవార్డులను ప్రదానం చేస్తామని తెలిపారు. మన స్వఛ్ సంకల్పానికి మెచ్చి కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి స్వఛ్ సర్వేక్షణ అవార్డులు ఇస్తోందని, ఈ ఏడాది ఏపీకి 5 అవార్డులు దక్కాయన్నారు. విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్విశాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లు పరిశుభ్రతలో రాష్ట్రం పేరు నిలబెట్టాయని వివరించారు.

హెూం కంపోస్టింగ్, సోర్స్ సెగ్రిగేషన్, సింగిల్యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఈ-వేస్ట్ మేనేజ్మెంట్, బీట్ ద హీట్, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ...ఇలా ఒక్కో నెల ఒక్కో థీమ్తో ఫలితాలు సాధించామన్నారు. ప్రజల నుంచి పొడి చెత్త సేకరించి వారికి నిత్యావసరాలు తిరిగిచ్చేలా స్వఛరథం తెచ్చామని, త్వరలో మరో 100 మండలాలకు రథాలు రానున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన స్వఛ్ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని విమర్శించారు. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని, చెత్త పన్ను వేసి చెత్తను మాత్రం వదిలేశారని దుయ్యబట్టారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి ఏపీని చెత్తరహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని సీఎం తెలిపారు. స్వఛమైన, పచ్చనైన, ఆరోగ్యకవంతమైన రాష్ట్రం కోసం అందరం పనిచేద్దామని పిలుపునిచ్చారు. యూజ్ అంట్ త్రో పాలసీ కాదు.. యూజ్-రికవరీ-రీయూజ్ పాలసీ అమలు చేస్తున్నామని తెలిపారు. సంజీవని పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. కోటి బీమా అందించేలా యాక్సెస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామన్నారు. కాగా, ప్రతి నెల మూడో శనివారం సీఎం 'స్వరా?ంధ్ర-స్వఛ్ ఆంధ్ర' అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను ఏడాదిలోగా తొలగించాలని సీఎం ఆదేశించారు. ఆయన చెప్పిన దానికంటే 15 రోజుల ముందే చెత్తను తొలగించేశాం" అని తెలిపారు. అనంతరం 75 మందికి అవార్డులను ప్రదానం చేశారు.

**శుభ్రతలో ఇలా భాగమయ్యాం: విజేతలు** "నాకు 350 ఇళ్లు కేటాయించారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విషయంపై ఉదయం 11 గంటల వరకు ఆ ఇళ్లలోని వారికి అవగాహన కల్పిస్తున్నాం. మధ్యాహ్నం నుంచి కాలువలను శుభ్రపరుస్తున్నాం" అని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన విజేత తౌడురాజు సభలో వివరించారు. వంట చేయడం వల్ల వచ్చే చెత్తను కంపోస్టుగా తయారుచేసి కూరగాయాలు పండిస్తున్నవైనాన్ని గుంటూరుజిల్లా పొన్నూరు మండలానికి చెందిన విజేత అనే మహిళ తెలిపారు. ఈ సభలో స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు స్వగ్రామానికి ముఖ్యమంత్రి**

**తమ్ముడు రామ్మూర్తి సంవత్సరీకానికి హాజరు** ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం స్వగ్రామమైన తిరుపతిజిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు రానున్నారు. గతేడాది ఆయన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన సంవత్సరీకం సందరరేగా స్వగ్రామంలో జరిగే కార్యక్రమానికి బాబు హాజరుకానున్నారు. కాగా, మంత్రి లోకేశ్ సహా చంద్రబాబు కుటుంబసభ్యులు సోమవారం రాత్రికే నారావారిపల్లి చేరుకున్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో టాటా గ్రూప్ భాగం కావాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ పిలుపిచ్చారు. అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సోమవారం ముంబైలో ఆయన టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్తో సమావేశమయ్యారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్కుమార్ బంగా, ఇండియా హెూటల్స్ ఎండీ పునీత్ చత్వాల్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కొల్హాత్కర్, టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ తదితరులు కూడా పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఈ నెలలో రాష్ట్ర అగ్ర నేతల సమక్షంలో నిర్వహించే టీసీఎస్ డెవల్పమెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని చంద్రశేఖరన్ను లోకేశ్ ఆహ్వానించారు.టాటా పవర్ రెన్యూవబుల్స్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ ఇన్ఫ్రా అభివృద్ధిలో.. రాష్ట్ర ప్రజలకు సౌకర్యంగా ఉండేలా రూఫ్టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో కూడా ప్రభుత్వంతో భాగస్వామి కావాలని కోరారు. 'రాష్ట్రంలో సెల్ మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు అవకాశాలను పరిశీలించండి. విశాఖలో టాటాఎలెక్సీ ప్రాంతీయ కార్యాలయం, ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయండి. సాఫ్ట్వేర్ డిఫైన్డ్ వెహికల్స్ అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్ ఆధారిత మొబిలిటీ/ఇన్నోవేషన్ వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ వాహన విడిభాగాలు, యూనిట్ల స్థాపనను పరిశీలించండి. ఇందుకు అవసరమైన భూమి ఇతర సదుపాయాలు కల్పిస్తాం. మచిలీపట్నం లేదా మూలపేట పోర్టులకు సమీపంలో సోడా యాష్ ఉత్పత్తి యూనిట్ను స్థాపించండి. విశాఖలో డేటా సిటీ ప్రాంతంలో ఏ-1 రెడీ డేటా సెంటర్ క్యాంపస్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించండి' అని లోకేశ్ అభ్యర్థించారు.

## ఏపీలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు భేష్

ఏపీలో పేదరిక నిర్మూలనకు అమలు చేస్తున్న పీ-4 కార్యక్రమం అదుతేంగా ఉందని రాజస్థాన్ ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి చేతన్ ప్రకాశ్ ప్రశంసించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఇక్కడ అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను పరిశీలించి తమ రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాజస్థాన్ ప్రణాళికశాఖ ఉన్నతాధికారుల బృందం సోమవారం అమరావతి సచివాలయంలో 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్తో భేటీ అయ్యింది. ఈ సందరరేగా దినకర్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని స్వరా?ంధ్రగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను రాజస్థాన్ అధికారులకు వివరించామని తెలిపారు. అనంతరం రాజస్థాన్ ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి చేతన్ ప్రకాశ్ మాట్లాడుతూ ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నామన్నారు. పారదర్శకత కోసం వినియోగిస్తున్న టెక్నాలజీ గురించి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ప్రణాళికశాఖ అధికారులు నిర్మల్ సేధి, వినేశ్ సింగ్ పాల్గొన్నారు.

## బీహార్ పీఠం కోసం ఉత్కంఠ పోరు..
## ముగ్గురు ప్రముఖులకు అసలు సిసలు పరీక్ష

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి**

**నితీశ్, తేజస్వి, ప్రశాంత్ కిశోర్లకు అగ్నిపరీక్ష**

**మరోసారి సీఎంగా నితీశ్ రికార్డు సృష్టిస్తారా?**

**ఒంటరి పోరాటం చేస్తున్న ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్**

**తొలిసారి ఎన్నికల బరిలో ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికలు ముగ్గురు కీలక నేతల రాజకీయ భవిష్యత్తుకు అసలైన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, రాజకీయ వ్యూహకర్త నుంచి నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్.. ఈ ముగ్గురి భవితవ్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు నిర్దేశించనున్నాయి. వీరి గెలుపోటములు బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

**నితీశ్ కుమార్: నిలుస్తారా.. నిష్క్రమిస్తారా?** దాదాపు రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న 74 ఏళ్ల నితీశ్ కుమార్కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. ఒకప్పుడు 'సుశాసన్ బాబు'గా సుపరిపాలనకు పేరుగాంచిన ఆయన, ఇటీవలి కాలంలో పాలన కంటే రాజకీయంగా పొత్తులు మార్చడం వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. దీనికి తోడు ఆయన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి. జేడీయూ-బీజేపీ కూటమికి ఆయనే సారథ్యం వహిస్తున్నప్పటికీ, మళ్లీ ఆయనే సీఎం అభ్యర్థిగా ఉంటారా అనే చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో గెలిచి రికార్డు స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారా? లేక ఆయన రాజకీయ శకం ముగిసిపోతుందా? అనేది తేలాల్సి ఉంది.

**తేజస్వి యాదవ్: యువనేత పోరాటం ఫలించేనా?**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, 35 ఏళ్ల తేజస్వి యాదవ్ ఈ ఎన్నికల్లో గట్టి సవాలును ఎదుర్కొంటున్నారు. తండ్రి అనారోగ్యంతో ఉండటంతో పార్టీ బాధ్యతలను పూర్తిగా తన భుజాలపై వేసుకున్నారు. 2020 ఎన్నికల్లో 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించినా, కాంగ్రెస్ వైఫల్యం కారణంగా అధికారానికి దూరమైంది. గతేడాది లోక్సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉన్నారు. రాహుల్ గాంధీ యాత్రతో పాటు సొంతంగా 'బీహార్ అధికార్ యాత్ర' చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. బీజేపీ-జేడీయూ కూటమి బలమైన ఎన్నికల యంత్రాంగాన్ని ఎదుర్కొని ఆయన ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాలి.

**ప్రశాంత్ కిశోర్: వ్యూహకర్తగా సక్సెస్.. నేతగా నెగ్గుతారా?** ఎన్నికల వ్యూహకర్తగా ఎందరో నేతలను గెలిపించిన ప్రశాంత్ కిశోర్, ఇప్పుడు తానే స్వయంగా రాజకీయ బరిలోకి దిగుతున్నారు. గతేడాది ఆయన స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీ ఈ ఎన్నికలతో అరంగేట్రం చేయనుంది. 2022లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర యాత్ర చేసిన పీకే, తనకు ప్రజల్లో గణనీయమైన మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రధాన పార్టీల నేతలు ఆయనను తేలిగ్గా తీసిపారేస్తున్నారు. సోషల్ మీడియాలో భారీ ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నప్పటికీ, ఈ ప్రచారం ఓట్ల రూపంలోకి మారుతుందా? లేదా? అన్నది ఫలితాల తర్వాతే తెలుస్తుంది.

## రాష్ట్రంలో అమెరికా దిగ్గజ ఫార్మా కంపెనీ
## ఎలి లిల్లీ పెట్టుబడులు

అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఔషధ తయారీ కంపెనీ ఎలి లిల్లీ.. భారతదేశంలోనే తమ మొట్టమొదటి తయారీ కేంద్రాన్ని హైదరాబాద్లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. దీనికోసం 100 కోట్ల డాలర్ల (రూ.8,871 కోట్లు) పెట్టుబడులు పెడతామని తెలిపింది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, ఎలి లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలి లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళిక, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారంతో అధునాతన ఔషధ తయారీ యూనిట్ను హైదరాబాద్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఇక్కడి నుంచే దేశంలో ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనున్నట్లు పేర్కొంది. ఫార్మా తయారీ యూనిట్ ఏర్పాటుతో రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మారంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని.. వీలైనంత త్వరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారి ఏర్పాటు చేస్తున్న అధునాతన యూనిట్.. తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుందని పేర్కొన్నారు. తాజాగా, దేశంలోనే తమ తొలి ఫార్మా తయారీ కేంద్రాన్ని తెలంగాణలో నెలకొల్పటానికి ముందుకొచ్చింది. ఈ సందరరేగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. విస్తరణలో భాగంగా ఎలి లిల్లీ కంపెనీ భారీ పెట్టుబడులకు సిద్ధపడటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇది ఒక గర్వకారణమని అన్నారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

**దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామా హైదరాబాద్: సీఎం** దేశంలోనే ఫార్మా హబ్గా పేరొందిన హైదరాబాద్ ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందని సీఎం రేవంత్రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 1961లో ఐడీపీఎల్ను స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారిందని, ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్లోనే ఉత్పత్తి అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారాన్ని అందిస్తామన్నారు. హైదరాబాద్లో ఎలి లిల్లీ కంపెనీ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో పలువురికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. ఎలి లిల్లీ విస్తరణ ఫార్మా రంగానికి కొత్త ఉత్తేజం అందిస్తుందని, ఇప్పటికే లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ వేగవంతమైన వృద్ధిని సాధిస్తోందన్నారు.

**150 ఏళ్ల కంపెనీ** అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీ 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో కొనసాగుతోంది. ప్రధానంగా మధుమేహం, స్థూలకాయం, ఆల్జీమర్, క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తోంది. మన దేశంలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి. హైదరాబాద్లో ఈ ఏడాది ఆగస్టులోనే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ను ప్రారంభించింది.

## బెంగళూరులో తేల్చుకుని రండి:
## రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు విషయమై కరా?టక కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి ఒక స్పష్టమైన నిర?యానికి రావాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కరా?టకలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లిఖార్జున ఖర్గేతో చెప్పించి అల్మట్టి ఎత్తు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టి ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు. కరా?టక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ అధిషా'నమే పెద్ద దిక్కు అని ఆమె గుర్తు చేశార మల్లిఖార్జున ఖర్గేను పరామర్శించి రాజకీయాలు మాట్లాడేందుకు కరా?టకలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డికి ఆమె ఒక విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం

ఇవ్వాలని తీర్పు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తొలగించిన సంస్థలోనే కార్మికుడికి ఉద్యోగం కల్పించేలా ఆయన తీర్పు ఇచ్చారని గతాన్ని గుర్తు చేశారు. గోపాలగౌడ అభిప్రాయా లు యువత, మహిళలు, రైతులు, కార్మికులు, పర్యావరణానికి చేరువగా ఉంటాయని, అవే భావాలు కలిగిన తాను ఆయనకు దగ్గరయ్యానని పవన్కల్యాణ్ చెప్పారు. "నేను 2019 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయా. ఆ సమయంలో జస్టిస్ గోపాలగౌడ అండగా ఉన్నారు. ఎంతో ధైర్యం చెప్పారు. సినిమాలలో బిజీగా ఉన్నప్పుడే నా వంతుగా సమాజానికి ఏదైనా చేయాలని రాజకీయాలలోకి వచ్చా. గోపాలగౌడ వంటి ఎంతోమంది ఆదర్శప్రాయుల సలహాలు నాకు కీలకం." అని పవన్ కల్యాణ్ అన్నారు.

**నీటి సమస్య పరిష్కారానికి కృషి!** కరా?టకలోని చిక్కబళ్లాపుర, కోలార్ జిల్లాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సోదరభావంతో తాను ప్రయత్నిస్తానన్నారు. "ఒకప్పుడు ఇది సరస్సులు ఉండే ప్రాంతం. కొన్నేళ్ల పాటు కొనసాగిన అనావృష్టి కారణంగా నీటి సమస్య ఏర్పడింది. దీనిని పరిష్కరించేందుకు సోదరభావంతో ప్రయత్నం చేస్తా." అని పవన్ అన్నారు. ఏపీ, కరా?టక రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా స్నేహ సంబంధాలు ఉన్నాయని, ఎంతో మంది తెలుగువారు విద్య, ఉద్యోగ, వ్యాపారాల కోసం కరా?టకలో నివసిస్తున్నారని చెప్పారు. ఇటీవలే 4 కుంకీ ఏనుగులను ఇచ్చి.. కరా?టక ప్రభుత్వం తమకు సహకరించిందన్నారు. శ్రీశైలం మల్లన్న దర్శనానికి వచ్చే కన్నడ భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో చర్చించానని, ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి సోమణ?, కోలార్ ఎంపీ మల్లేశ్బాబు తదితరులు పాల్గొన్నారు. సభ ముగిసేదాకా అభిమానులు 'పవర్ స్టార్' అంటూ నినాదాలతో హెూరెత్తించారు. హెలికాప్టర్ వరకు ఆయన వెంట వచ్చి వీడ్కోలు పలికారు.

## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించారు. ఖర్గే అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. బెంగళూరులోని ప్రఖ్యాత ఎం.ఎస్. రామయ్య ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. ఖర్గే శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న కారణంగా, ఆయన గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు వైద్యులు పేస్ మేకర్ ఇంప్లాంట్ ప్రక్రియ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెంగళూరుకు చేరుకున్నారు. పరామర్శ అనంతరం, వారి మధ్య రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సుప్రీంకోర్టులో విచారణకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## సీజేఐపై బూటుతో దాడికి యత్నం...
## ప్రధాని మోదీ స్పందన

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్తో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

## జగన్ హయాంలో కల్తీ మద్యంతో
## ప్రాణాలు తీశారు: అనిత

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం ఏరులై పారిందని, దాని కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆరోపణలు చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్కు లేదని ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం వల్ల జరిగిన మరణాలను ఈ సందరరేగా ఆమె గుర్తుచేశారు. మన్యం జిల్లాకు చెందిన గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురై విశాఖపట్నంలోని కేజీహెచ్లో చికిత్స పొందుతున్నారు. సోమవారం హెూంమంత్రి అనిత వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల అస్వస్థత ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని, వైద్య నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణకు ఆదేశించామని అనిత తెలిపారు. పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నిన్న మంత్రి సంధ్యారాణి కూడా విద్యార్థులను పరామర్శించారని ఆమె పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చినా, వారు ఒక్కసారి కూడా ఆశ్రమ పాఠశాలల వైపు కన్నెత్తి చూడలేదని అనిత విమర్శించారు. కానీ ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని ఆమె వివరించారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని హెూంమంత్రి అనిత హామీ ఇచ్చారు.

## ఉద్యోగులను మోసం చేశారు:
## ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారిని నమ్మించి మోసం చేస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, భూ పందేరాలపైనే కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తున్నారని ఆరోపించారు. "అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్నా, మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. తీపి మాటలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఇప్పుడు వారిని నడిరోడ్డుపై నిలబెట్టారు" అని జగన్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న మధ్యంతర భృతి (ఐఆర్) ఊసే లేదని, మెరుగైన పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో వారం రోజుల్లోనే ఐఆర్ ప్రకటించడమే కాకుండా, పీఆర్సీ కమిషన్ను కూడా నియమించామని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఆర్సీ చైర్మన్ను తొలగించి, ఉద్యోగులకు జీతాలు పెరగకుండా అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు ఇప్పటికీ పెండింగ్లోనే ఉన్నాయని, పండుగలకు కూడా బకాయిలు చెల్లించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని జగన్ పేర్కొన్నారు. సీపీఎస్/జీపీఎస్పై ఆమోదయోగ్యమైన పరిష్కారం అని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానాన్నే ఇప్పుడు కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు పీఆర్సీ బకాయిలు, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్మెంట్ వంటి వాటి కింద ప్రభుత్వం సుమారు రూ.31 వేల కోట్లు బకాయి పడిందని జగన్ ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని దుస్థితికి ఉద్యోగులను నెట్టారని అన్నారు.

# చట్టప్రకారం విచారించి న్యాయం చేస్తాం





### ఎస్పీ విక్రాంత్ పాటిల్

### ప్రజా ఫిర్యాదుల వేదికకు 58 వినతులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. సోమవారం నాడు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు వచ్చాయి.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**ప్రధానంగా వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని:** ఉద్యోగాల పేరుతో మోసం: రైల్వే లేదా మైక్రో సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి హైదరాబాద్‌కు చెందిన విజయభాస్కర్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలుకు చెందిన దినేష్ నాయుడు ఫిర్యాదు చేశారు. నకిలీ పట్టాలతో భూమి మోసం: ఫోర్జరీ సంతకాలతో నకిలీ భూమి పట్టా ఇచ్చి రూ. 10 లక్షలు తీసుకొని మోసం చేస్తున్న కుమ్మరి విజయలక్ష్మి, రాముడు, ఏజెంట్ చిలక రాజశేఖర్‌లపై చర్యలు తీసుకోవాలని ఏ.క్యాంపుకు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. లీజు గడువు ముగియకముందే ఖాళీ: రాజ్ విహార్ సెంటర్‌లోని లాడ్జిని లీజు తీసుకున్నా, గడువు ముగియకముందే బలవంతంగా ఖాళీ చేయించారని, ఫర్నిచర్, వస్తువులు ఇప్పించాలని వాసవి నగర్‌కు చెందిన శ్రీనివాసులు వేడుకున్నారు. అప్పు తీర్చకుండా మొండికేతనం: పెదపాడుకు చెందిన గిడ్డయ్య అనే వ్యక్తి రూ. 5 లక్షలు తీసుకొని ఇవ్వడం లేదని, కోర్టు ఉత్తర్వులు ఉన్నా స్పందించడం లేదని కొత్తపేటకు చెందిన లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు.నకిలీ డాక్యుమెంట్లు, ఆస్తి వివాదాలు: నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తమ భూమిని సాగు చేసుకుంటున్న నాగరాజుపై చర్యలు తీసుకోవాలని పెద్ద హ్యాట గ్రామానికి చెందిన సతీష్ ఫిర్యాదు చేశారు. అలాగే, చిన్న కుమారుడు ఆస్తి, బంగారం, డబ్బులు తీసుకొని బయటకు పంపించాడని కోట వీధికి చెందిన హుస్సేన్ బి న్యాయం చేయాలని కోరారు.ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా మరియు సీఐలు పాల్గొన్నారు.

## శ్రీ వీర నారాయణ స్వామి దేవాలయం చరిత్ర







పాణ్యం,అక్టోబర్ 6 ,పల్లె వెలుగు: శ్రీ మహా విష్ణువు అష్ట భుజ మూర్తిగా దర్శనమిచ్చే ఈ అరుదైన దేవాలయం పాణ్యం మండల కేంద్రంలో కలదు. ఇక్కడ స్వామి పూర్వం అగస్త్యుని ప్రార్ధన మేరకు ఇలా దర్శన మిచ్చారని అదే రూపంలో కొలువై ఉన్నారని స్థల మహత్యం జానపద కథ ప్రకారం గదగ్ కర్నాటక నుండి ఇక్కడకు స్వామి వన విహారం కు వచ్చి రాక్షస సంహారం చేసి ఇక్కడే నిలచిపోయారని చెప్తారు.ఈ దేవాలయం లో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారు,వారి శిష్యులు శ్రీ అన్నజయ్య,శ్రీ ఈశ్వరీ దేవి కొంత కాలం ఉన్నారు.ఉండి వీర నారాయణ మంత్రాన్ని ఉపాసన చేసారని వారి చరిత్రల ద్వారా తెలుస్తోంది.ఈ పూర్వ ఆలయాన్ని గోపురాన్ని తూర్పు చాళుక్య రాజులు నిర్మాణం చేశారు.కొన్ని సంవత్సరాల క్రిందట గుప్త నిధుల దొంగలు మూల మూర్తి చుబుకం(గడ్డం)అభయ హస్తం వద్ద చేసిన గాయం కారణంగా ఆ స్వామిని వెనుక ఉంచి ఆయన ముందు రాజస్థాన్ శైలి లో ఉండే పాల రాయి మూర్తిని పునః ప్రతిష్ట చేశారు.మూల మూర్తి విశేషం కారణంగా భిన్నమైన ఆయనకు ఏకాంతంలో పూజలు జరుగుతున్నాయి భక్తులందరికి ముందున్న స్వామి మాత్రమే దర్శనమిస్తారు.ఈ ఆలయ గోపురం పైన రామాయణం,భాగవతం, భారతం కథలు చూడచక్కని కళా నైపుణ్యం తో ఉన్నాయి.ఇదే ఆలయంలో ఒక శాసనం దాని మీద గరుడ ముద్ర ఉన్నాయి, రాజ గోపురం కింద మస్త్య అవతారం ఉంటుంది ప్రళయంలో ఈ స్వామి నీటిలోకి వెళ్తారని అప్పుడు సృష్టి మొత్తం జలం తప్ప ఏమీ ఉండదని చెప్తారు.ఈ స్వామికి 8 దిక్కుల్లో శివుడు,భైరవుడు,ఆంజనేయ స్వామి,దుర్గా దేవి ,నృసింహ స్వామి కొలువై ఉన్నారు వివిధ ఆలయాల్లో ఆంధ్ర దేశంలో ఏకైక అష్ట భుజ మూర్తి ఆలయంగా చెప్పుకోవచ్చు ఇక్కడ ప్రతి రోజు అనువంశీక అర్చకుల ద్వారా నిత్య పూజలు, కృషా?ష్టమికి వార్షిక బ్రహ్మోత్సవాలు ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయి.ఈ ఆలయ దర్శన వేళలు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ ఆలయం పాత పాణ్యం గ్రామంలో లోపలికి ఉంది స్థానికులు బొమ్మల దేవాలయం గా పిలుస్తారు ఎంతో ఆరుదైన ఈ ఆలయం సరైన ప్రచారం లేక జన బహుళ్యం లో తెలియ రాలేదు ఎప్పటి నుండో ఈ స్వామి ఆలయం గురించి రాయాలి అనుకున్న ఈ రోజు కుదిరింది అవకాశం ఉండే వారు ఆలయ వేళల్లో వెళ్లి తప్పకుండా దర్శించుకోండి.

## కర్నూలు జిల్లా మాస్ మీడియా అధికారిగా ఎన్. ప్రకాష్ రాజు బాధ్యతలు

### పదోన్నతిపై గుంటూరు నుంచి బదిలీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా మాస్ మీడియా అధికారి (డెమో)గా ఎన్. ప్రకాష్ రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన గుంటూరు జిల్లా పి.ఓ.డి.టి.టి కార్యాలయం నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేసేవారు. అక్కడి నుండి పదోన్నతి పొంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం (%ణవీడఌా%) కర్నూలు నందు జిల్లా మాస్ మీడియా అధికారిగా విధుల్లో చేరారు. ఈ సందఠరేగా కార్యాలయ సిబ్బంది మరియు అధికారులు ప్రకాష్ రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో వైద్య ఆరోగ్య కార్యక్రమాల విస్తరణలో ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు.

## పిసిఓడి పై అవగాహన



**డాక్టర్. ఎ అరుణ కుమారి**
**ఎంబీబీఎస్ డి జి ఓ**
**ఎఫ్ఏజీఈ**
**ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్**
**గోల్డ్ మెడల్**
**నెరవాటి మల్టీ స్పెషాలిటీ**
**హాస్పిటల్ నంద్యాల**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 06 . పల్లె వెలుగు :పిసిఒడి అంటే ఏంటి ? పిసిఓడి అంటే పాలి సిస్టిక్ ఒవేరియన్ డిసీస్, అండాశయాలలో అపరిపక్వమైన గుడ్లను ఉత్పత్తి చేసే ఒక వైద్య పరిస్థితి దీనివలన స్త్రీలలో మగవారిలో ఉండే హార్మోన్లు విడుదల అవుతాయి . వీరిలో క్రమ రహిత ఎళీళీతుచక్రాలు, వంధ్యత్వం ,జుట్టు రాలడం మొటిమలు మరియు బరువు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ముఖ్య లక్షణాలు:**క్రమరహిత నెలసరి అధిక ఆండ్రోజన్ స్థాయిలు బరువు పెరగడం మొటిమలు అండాశయాలలో తిత్తులు మధుమేహం అధిక ఎళీళీతుస్రావం జుట్టు రాలడం అవాంచిత రోమాలు చర్మం నల్లబడటం

**కారణాలు** :ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యత పేలవమైన జీవనశైలి జన్యు సంబంధిత కారణాలు

**నిర్ధారణ** :స్కానింగ్ రక్త పరీక్షలు మరియు రోగి యొక్క లక్షణాలు

**చికిత్స** : మెరుగైన జీవనశైలి ఆహారం పీచు పదార్థాలు ఆరోగ్యకరమైన కొవ్వులు పిండి పదార్ధములు తగు మోతాదులో తీసుకోవడం యోగ మరియు వ్యాయామము ఉపకరిస్తుంది.

**వైద్య చికిత్సలు** : మందులు మరియు లాప్రోస్కోపీ ఉపయోగపతాయి.

## పందిపాడు కాలనీపై కమిషనర్ ప్రత్యేక దృష్టి





### తక్షణమే రూ. 35 లక్షల నిధులు మంజూరు
### మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలుబీ కాలనీ ప్రతినిధి నాగేంద్రకు ప్రశంస

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్న పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులకు మున్సిపల్ కమిషనర్ ఊరటనిచ్చారు. సోమవారం నాడు కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ కు కలిసి అర్జీ సమర్పించారు. రోడ్ల కోసం రూ. 35 లక్షలు తక్షణ మంజూరు కాలనీవాసుల వినతికి మున్సిపల్ కమిషనర్ అత్యంత సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా రోడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు గాను, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రూ. 35 లక్షల నిధులను మంజూరు చేశారు. కాలనీలో రోడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, ప్రజల కష్టాలను తీరుస్తామని ఈ సందఠరేగా కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ తక్షణ స్పందన కమిషనర్ వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

**విలేఖరి నాగేంద్రుడు కమిషనర్ అభినందన** ఈ సందఠరేగా కాలనీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించిన విలేఖరి నాగేంద్రను మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. "కాలనీలోని సమస్యలన్నింటినీ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి, సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేసినందుకు" నాగేంద్రను కమిషనర్ మెచ్చుకున్నారు.

**సమస్యలన్నీ పరిష్కరిస్తాం: కమిషనర్ హామీ** పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలైన నీటి ట్యాంకుల్లో పాచి, విద్యుత్, వీధి దీపాల సమస్య, మురుగు కాల్వల నిర్వహణ లోపం వంటి ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలన్నింటినీ శ్రద్ధగా విన్న మున్సిపల్ కమిషనర్ , ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా, ప్రణాళి కాబద్ధంగా పరిష్కరిస్తామని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కమిషనర్ తక్షణ స్పందన మరియు మంజూరు చేసిన నిధులు, అలాగే కాలనీ ప్రతినిధికి దక్కిన ప్రశంసల పట్ల పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించండి

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు సూచనలు ఇచ్చారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అజయ్ కుమార్ , అనురాధ, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి , ట్రైబల్ వెలేఠర్ ఆఫీసర్ కొండన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలనీ ,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 6 అధిక వర్షాలు వల్ల నష్టపోయిన పంటలను ఆదుకోవాలంటే ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి కేసి జబ్బర్,సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ తెలిపారు సిపిఐ, ఏపీ రైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరులో వర్షానికి పాడైపోయిన వివిధ పంట ఉత్పత్తులను చేతపట్టుకుని సోమప్ప సర్కిల్ నుండి తాహశీ ల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అనంతరం ధర్నా చేపడం జరిగిందని, కార్యక్రమానికి సిపిఐ మండల నాయకులు తిమ్మ గురుడు అధ్యక్షత వహించారుఈ సందఠరేగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కేసి జబ్బర్, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు అన్ని రకాల పంటలు విస్తారంగా లక్షలాది ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, కానీ వరుడు కన్నెర్ర చేసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికొచ్చిన పంటలు పూర్తిగా నీటిపాలై రైతులకు దుఃఖాన్ని మిగిల్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణంగా రావలసిన వర్షపాతం కన్నా 37.9% వర్షం అధికంగా వచ్చి పంటలు కొట్టుకుపోవడం జరిగిందని, జిల్లాలో రైతులు వేసిన ప్రధాన పంటలు ఉల్లి, టమాటా, పత్తి, వేరుశనగ, ఆముద, కొర్ర,కంది, జొన్న, సద్ద, మిరప, తదితర పంటలు అధిక వర్షాలకు భూమిలోనే కుళ్ళిపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులు పెట్టుబడులు కోసం బ్యాంకులలో, ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు తెచ్చి పంటలు సాగు చేయడం జరిగిందని, ప్రధానంగా ఉల్లి పంటకు ఒక ఎకరాకు రైతులు ఒక లక్ష నుండి 1,50,000 వరకు పెట్టుబడి పెట్టారని మరియు మిర్చి పంటకు 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున రైతంగానికి నష్టం జరిగిన ప్రభుత్వ అధికారులు కానీ పాలకులు గానీ ఏం పట్టించుకోకుండా ఈ సమస్య తమది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారని, క్షేత్రస్థాయిలో దిగి పంటలు పరిశీలన చేసిన అధికారులు ఒక్కరు కూడా లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులను వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఆ నివేదిక ఆధారంగా ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని, అదేవిధంగా ఫసల్ బీమా, వాతావరణ బీమా, పంట ఇన్సూరెన్స్ పూర్తిస్థాయిలో వర్తింపు చెయ్యాలని అదేవిధంగా బ్యాంకుల్లో ఉన్న అప్పులను రద్దుచేసి, రబీ సీజన్లో 90 శాతం సబ్సిడీతో కూడుకున్న విత్తనాలను రైతులు అందించాలని, జిల్లాలో ఉన్న అన్ని మండలాలను అధిక వర్షాల వల్ల నష్టపోయిన మండలాలుగా గుర్తించాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాహశీల్దార్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బీజీ విరుపాక్షి, సిపిఐ మరియు రైతు సంఘం నాయకులు బజారి,బీపీ వెంకటేష్, ఇస్మాయిల్, షరీఫ్,విజయేంద్ర, వీరేష్, కాజా,ఆంజనేయ,రాము, హనుమంతు,టైలర్ కాజా, నరసింహులు,వెంకటేష్, అమృత,రఫీక్,అబ్దుల్లా, నరసప్ప,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు



### ఎగువ అహోబిలంలో మహా పూర్ణాహుతితో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు...

ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలం క్షేత్రంలో ఈనెల 2 నుండి ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్రోత్సవ కార్యక్రమాలు సోమవారం మహా పూరా?హుతి కార్యక్రమంతో వైభవంగా ముగిసాయి. ఎగువ అహోబిలం ఉత్సవమూర్తి మీ జ్వాల నరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి , శ్రీదేవి భూదేవి అమ్మవార్ల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టు పవిత్ర మాలలతో అలంకరించి హెూమం, పూరా? హుతి కార్యక్రమాలను నిర్వహించారు. అహెూ బిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి స్వీయ పర్యవేక్షణలో ఈ ఏడాది పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా ముగిసినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు.



### స్మాట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందా రెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, మండల కన్వీనర్-జి.రవీంద్రనాథ్ రెడ్డి ల ఉత్తర్వుల మేరకు గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మిరత్నమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఆది రెడ్డి,రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఏ.చంద్రశేఖర్ గౌడ్, వెంకటరాముడు తదితర నాయకులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వో మహబూబ్ బాషా తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిధులను

# భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే అందజేయాలి

### కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించే ప్రయత్నం చేయడం దారుణం

### ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 6** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం లక్షలాదిమంది కార్మికులు అనేక సంవత్సరాలు సుదీరకాలం పోరాడు సాధించుకున్న సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని, యధావిధిగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిధులను భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు మాత్రమే అందజేయాలని, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించాలని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు.సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలోని అధికారి శ్రీకాంత్ కి భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు అని తెలిపారు. నేడు భవన నిర్మాణ రంగంలో ఇసుక అందుబాటులో లేక పనులు కోల్పోయి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఇసుకను ఉచితంగా ఇచ్చి జీవనోపాధి చూపిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఇసుకని అందని ద్రాక్షగా మార్చిందని ఆరోపించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ప్రకారం కార్మికుల సంక్షేమ పథకాలు నిలుపుదల చేసేందుకు ఇచ్చిన 1214 సర్కులర్ ను రద్దుచేసి ,యధావిధిగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలుగా ప్రమాదాల బారిన పడిన కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారంను తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి మరియు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను వెంటనే ఉచితంగా ఇచ్చి ఉపాధి చూపించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే 13 గంటల పనివిధానం రద్దు చేసి, 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బాబు,డివిజన్ నాయకులు మల్లికార్జున ,వెంకటేష్,నరేంద్ర,రఘు, మల్లేశప్ప,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి





### కమిషనర్ పి. విశ్వనాథ్

### ప్రజా ఫిర్యాదుల వేదికకు 19 వినతులుబీ మౌలిక వసతులపై దృష్టి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ గారు అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 19 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ తెలిపారు. ఈ ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుని, సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు ఆయన హామీ ఇచ్చారు.

**ప్రధానంగా అందిన ఫిర్యాదులు:** తాగునీటి పైప్‌లైన్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలోని ఇందిరాగాంధీ నగర్ నందు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని స్థానికులు అనిత, ఆనంద్, నాగరాజు తదితరులు కోరారు. సీసీ రోడ్ల నిర్మాణం: 40వ వార్డు రహమత్ నగర్ నందు సీసీ రహదారి నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డితో పాటు స్థానికులు విన్నవించారు.రహదారి నిర్మాణం: 19వ వార్డు పరిధిలోని రాంప్రియ నగర్, ఇంజనీర్స్ కాలనీ, మదర్ ల్యాండ్ ప్రాంతాల్లో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విష? వర్ధన్ రెడ్డి, రవి, కిరణ్ తదితరులు విన్నవించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా, వచ్చిన ప్రతి అర్జీని నిరీ?త గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్వో జునైద్, మేనేజర్ చిన్నరాముడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరం

## పందిపాడు ఇందిరమ్మ కాలనీ దుర్భర జీవనం!





### రోడ్లు లేవు, నీళ్లు లేవు, వెలుగు లేదు...

### చీకట్లో విషపురుగులతో సహజీవనం!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** 'పేదలకు పక్కా ఇల్లు' అనే గొప్ప నినాదంతో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పందిపాడు ఇందిరమ్మ కాలనీ నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన దయనీయ పరిస్థితులకు నిదర్శనంగా మారింది. 4000 మంది డిమాండ్ డ్రాఫ్టులు (డీడీలు) చెల్లించినా, కేవలం 2500 మందికి స్థలాలు కేటాయించారు. అయితే, దశాబ్ద కాలంగా ప్రభుత్వాలు మారినా, ఈ కాలనీకి కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంతో, ఇక్కడ నివాసం ఉండేవారి జీవనం దుర్భరంగా మారింది.

**బురదమయం రోడ్లు, కిలోమీటర్ల దాకా త్రాగునీరు** ధైర్యం చేసి ఇళ్లు నిర్మించుకున్న దాదాపు వంద కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయి. రవాణా కష్టం: ఈ ప్రాంతం నల్ల రేగడి భూమి కావడంతో, వర్షం పడినప్పుడు రోడ్లన్నీ బురదమయమై నగరంలోకి రావడం, వెళ్లడం ప్రజలకు ఓ పెద్ద సవాలుగా మారింది. గ్యాస్ లేదు: దామోదర దాల్ మిల్ నుండి రోడ్డు లేకపోవడంతో, గ్యాస్ సిలిండర్లు తెచ్చే వాహనాలు సైతం కాలనీలోకి రావడం లేదు. దాహం కేకలు: కాలనీలో త్రాగునీటి సౌకర్యం లేక, మహిళలు కిలోమీటర్ల దూరం నడిచి ముజఫర్ నగర్ లేదా చెన్నమ్మ సర్కిల్‌కు వచ్చి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బోర్ నీటి వల్ల చర్మ వ్యాధులు కూడా వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దోమలు, దొంగలు, మందుబాబుల మధ్య జీవనం** కాలువలు లేకపోవడంతో ఇంకుడు గుంతల నుంచి మురుగునీరు రోడ్ల మీదికి వస్తోంది. ఈ మురుగు నీరు నిలిచిపోయి, దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. విష జ్వరాలు: దోమల కాటు వల్ల శరీరమంతా దద్దుర్లు, విష జ్వరాలు వస్తున్నాయని, చికిత్స కోసం రోడ్డు మార్గం లేక రాత్రి సమయాల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసి కాశమ్మ ఆవేదన చెందారు. కనీసం 15 రోజులకు ఒకసారి 104 వాహనంను పంపి ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. చీకటి సామ్రాజ్యం: వీధి లైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో కాలనీ చీకటి సామ్రాజ్యాన్ని తలపిస్తోంది. ఈ చీకటిలో పాములు, తేళ్లు, దోమలతో కలిసి జీవనం సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. భద్రతా లోపం: చీకటిని ఆసరాగా తీసుకుని మందుబాబులు వచ్చి మద్యం సేవించడం, పైపులు, సిమెంటు, మోటార్ల దొంగతనాలు జరుగుతుండడంతో మహిళలు రాత్రిపూట బయటకు రావాలంటే భయపడుతున్నారు. కుక్కల బెడద: దొంగలతో పాటు కుక్కల బెడద కూడా అధికంగా ఉండడంతో, రాత్రి పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు** "గత మూడు సంవత్సరాలుగా ఇక్కడే కాపురం చేస్తున్నాం. కలెక్టర్, కమిషనర్లకు అనేక పర్యాయాలు విన్నవించినా, సమస్యలు సమస్యలుగానే ఉండిపోతున్నాయి తప్ప పరిష్కార మార్గం చూపడం లేదు," అని కాలనీవాసి అన్వర్ భాష ఆరోపించారు.

కాశమ్మ మాట్లాడుతూ, "ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా కాలనీ అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం 15 రోజులకు ఒకసారైనా దోమల నివారణ కోసం పొగ వదలాలి, విషపురుగుల బారిన పడకుండా పిచ్చి మొక్కలను తొలగించాలి" అని కోరారు. కూలి, మట్టి పని చేసుకొని బ్రతికే ఈ నిరుపేద కుటుంబాల కష్టాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి, తక్షణమే రోడ్లు, కాలువలు, త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసి తమను ఆదుకోవాలని పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు వేడుకుంటున్నారు.



# దొంగ ఓట్లతో మూడోసారి అధికారం చేపట్టిన మోడీ సర్కార్





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 6** ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ మరియు మున్సిపల్ కార్యాలయంకు ఎదురుగా పలు ప్రాంతాలలో ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వల్లి ఆధ్వర్యంలో ఓట్ చోరీ కి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .అనంతరం ఈ సందరరేగా వీరు మాట్లాడుతూ ఓట్ చోరీ కి పాల్పడి కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది.బిజెపి ఎలా ఓట్ చోరీ చేసిందో ప్రజలకు మనం వివరించాలి ప్రతి గ్రామం నుంచి వందల పైగా సంతకాల సేకరించాలి.రానున్న ఎలక్షన్ లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చెయ్యాలని తెలియజేశారు. దేశంలోని ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ వస్తేనే పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఆసిఫ్, భాస్కర్ రమేష్ పాల్గొన్నారు

# వాతావరణ మార్పులతో వరికి ఎండాకు తెగుళ్లు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 6:** అధిక వర్షాలు ఉషో?గ్రతల వలన వాతావరణంలో వచ్చిన మార్కు అధిక వర్షాలు ఉషో?గ్రతల వలన వాతావరణంలో వచ్చిన మార్పులతో వరి పంటకు తెగుళ్లు ఆశించాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సోమయాజులపల్లి ఈర్న పాడు గ్రామాలలో తెగుళ్లు సోకిన వరి పంటలను మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ సోమవారం పరిశీలించారు. మండలంలో సెప్టెంబర్ నెలలో 154 మిల్లీమీటర్ల సాధరణ వర్షం ఉండగా 326 మిల్లీమీటర్ల అధిక వర్షము నమోదైనదని ఏవో తెలిపారు. అధిక వర్షాలకు రామాపురం, సోమయాజులపల్లి, జి లింగాపురం, జిసి పాలెం ఈర? పాడు గ్రామాలలో సాగు చేసిన వరి పంటకు ఎండాకు తెగులు తుప్పు తెగులు తెగులు ఎక్కువగా ఆశించాయని అన్నారు. రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో కోరారు. ఎండాకు తెగులు బ్యాక్టీరియా వల్ల వ్యాపించి ఆకుల అంచుల నుంచి పసుపు రంగుగా మారి ఎండిపోతాయని వీటి నివారణకు బ్యాక్టీరియాని అరికట్టడానికి కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందులు ఎక్కరాకు 500 గ్రాములు 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని అన్నారు. పిచికారి చేసిన రెండు వారాల తర్వాత రెండోదఫా పిచికారి చేయాలని అన్నారు. పొడ తెగులు లేత ఆకులపై పొడలాగా వ్యాపించి పైరు మొత్తం ఎండిపోతుందని అన్నారు. వీటి నివారణకు హెక్సా కొనజోల్ 400 మిల్లీ లీటర్లు పిచికారి చేయాలి లేదా పాపి కొనజల్ 200 మిల్లీలీటర్లు లేదా వాలిడా మైసిన్ 400 మిల్లీమీటర్లు రెండు లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. వీటిని రెండవ దఫాగా 15 రోజులకు పిచికారి చేయాలని అన్నారు. తుప్పు తెగులు వరి ఆకులపై గోధుమ గన్నంలో తుప్పు పట్టినట్లుగా మచ్చలుగా ఏర్పడి క్రమేపి పెద్దవి ఆకులో భక్త హరితం లేకుండా పోతుంది. ఇలా ఆకులు ఎండిపోయి దుబ్బు కూడా ఎండిపోతుందని అన్నారు. వీటి నివారణకు ఎకరానికి కార్బన్డజం 250 గ్రాములు తీసుకొని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని అన్నారు. అగ్గి తెగులు గాలిలో తేమ శాతం అధికంగా ఉన్నప్పుడు అగ్గి తెగులు బాగా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఆకులు ఎండిపోయి తగలబడినట్లుగా కనిపిస్తాయని ఈ చెవులు ఆశించిన నేల చుట్టూ గట్లపై గడ్డిని నివారించాలని అన్నారు. ట్రై సైక్లోజల్ ఆరు గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చునని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది ప్రియాంక పలువురు రైతులు పాల్గొన్నారు

# దళితుడైనందుకే సుప్రీం కోర్ట్ సి.జె.ఐ. బి. ఆర్. గవాయ్ పై దాడి

### ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తోంది,,,,

### జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం ,,,,



**ఎమ్మిగనూరు. పల్లె వెలుగు అక్టోబర్ 6** నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ భారతదేశంలో ఉందని, దళితులైనందుకే సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయ్ పై సనాతన ధర్మాన్ని అవమానించారంటూ చెప్పుతో న్యాయవాది కిషోర్ రాకేష్ దాడికి యత్నించారని, ఈ దాడిని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (%ఖవూూ%) తీవ్రంగా ఖండిస్తుందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.దళిత, గిరిజనులు ఏ స్థాయిలో ఉన్నా మతోన్మాదుల నుండి, మనువాదుల నుండి పరంపరంగా అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సీజేఐపై చెప్పుతో దాడి చేయడం అంటే సనాతన పేరుతో నాగరికతను నాశనం చేసే చర్యగా ఉందని అభివరి?ంచారు. ఈ దాడి దేశ ప్రజలు సిగ్గుతో తలదించుకునేలా ఈ రోజు కావడం విచారకరమన్నారు. రాజ్యాంగబద్ధంగా సిజెఐ బి.ఆర్.గవాయ్ తన విధులు తాను నిర్వహిస్తున్న క్రమంలో.. న్యాయవాది ముసుగులో దాడి చేయడం ఇది ముమ్మాటికి మతోన్మాద చర్యగా తెలిపారు. ప్రధాన న్యాయమూర్తులు రాజ్యాంగంలో మౌలిక మార్పులు చేయడానికి అవకాశం కల్పించిన సవరణలు ఎన్నో ఉన్నాయ న్నారు. ఇందుకు ఉదాహరణగా సుప్రీంకోర్టు సూచించిన ఫలితంగానే రాజ్యాంగంలో మొదటి ఆర్టికల్ తో పాటు ఆర్టికల్ 42, ఆర్టికల్ 44 లు రాజ్యాంగ సవరణలు జరిగాయని ఈ సందరరేగా గుర్తు చేశారు. మతోన్మాదులు చరిత్రలో నిలిచిపోయేందుకు సుప్రీంకోర్టులో సిజెఐపై అమానవీయ ఘటనకు పూనుకున్నారన్నారు. భారతదేశ చరిత్రలో దళిత రాష్ట్రపతులైన కే.ఆర్. నారాయణ, రామనాథ్ కోవింద్, ద్రౌపది ముర్ము లకు గుడులలో ప్రవేశం కల్పించలేదని ఇదేనా సనాతన ధర్మమని ప్రశ్నించారు. దళితుడైన బంగారు లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీ(%దీబీూ%)కి జాతీయ అధ్యక్షుడిగా నియామకం జరిగితే ఓర్వలేని మతోన్మాదులు లక్ష రూపాయలు లంచం ఇచ్చి సస్పెండ్ చేశారని ఇదేనా సనాతన ధర్మమని ప్రశ్నించారు. దేశ అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్న దళితులకే ఈ గతి పడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆవేదన చెందారు. భవిష్యత్తులో మతోన్మాదులను, మనువాదులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించి ప్రజాస్వామి పరిరక్షణకు పూనుకోవాలని పిలుపునిచ్చారు.

## జీయస్టి 2.0, సూపర్ సేవింగ్స్ పై అవగాహన అవసరం



**పోరుమామిళ్ల అక్టోబర్ 6( పల్లె వెలుగు)** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు శ్రీమతి పర్వీన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యుల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన "జీయస్టి 2.0, సూపర్ సేవింగ్స్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పన్నులపై అవగాహనతో ఉండాలని, జీయస్టి ఉపయోగాల గురించి గ్రామాలలో తెలియపరచాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రకాష్ రావు, వెంకట రావు, యంబడి ఈశ్వరయ్య, రవిచంద్ర, డాక్టర్ సులోచన, శోభన్ బాబు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మంత్రిగారు మరహదారిని ఆర్ అండ్ బి లో విలీనంచేసి రోడ్డు వేయండి



**దొర్నిపాడుఅక్టోబర్ 6 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని ఉమాపతి నగరం గ్రామం అంటేనే పక్షవాత వైద్యానికి పెట్టింది పేరుగాంచింది ,అలాంటి గ్రామానికి వెళ్లాలంటే గుండుపాపల గ్రామం మెట్ట నుండి వెళ్లే రహదారిని ఆర్ అండ్ బి లోవిలీనం చేసి రోడ్డుసౌకర్యం కల్పించాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని గ్రామ ప్రజలు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు కోరుతున్నారు, సుమారు 50 సంవత్సరాల నుండి ఈ గ్రామంలో పక్షవాత నివారణకు గ్రామానికి చెందినవారు వైద్య పరీక్షలు చేస్తూ వ్యాధిని నయం చేస్తుండడంతోఈ గ్రామానికి పలు రాష్ట్రాల నుండి రోగులు వస్తున్నారు ,రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ గ్రామానికి రోగులు రావాలన్నా, రైతులు ప్రజలు ,వాహనదారులు, ఈ దారిలో వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారు ,కొద్దిపాటి వర్షం వచ్చిన కుంటలను తలపించేలా గుంతలు వర్షంనీటితో నిండి ఉండి దర్శనమిస్తున్నాయి, రాత్రి వేళలో కొత్త ,పాత వారు వెళ్లాలంటే ప్రమాదాలకు గురికావాల్సిందే ప్రమాదాలు జరిగిన సందరాలు కూడా కలవు, పంచాయతీ పరిధిలో ఉన్న ఈ రహదారిని ఆర్ అండ్ బి లో విలీనం చేసి రాకపోకలు బాగా సాగేలా రోడ్డు వేయాలని రెండు గ్రామాల ప్రజలు వైద్యం కోసం వచ్చే ఇతర రాష్ట్రాల వారు కోరుతున్నారు

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 60 ఫిర్యాదులు.

### విచారణ జరిపి చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 06-10-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావ ృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

**ఫిర్యాదులలో కొన్ని....** 1).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి 3,80,000/- సంతోష్ మరియు మధు అనే వ్యక్తులు డబ్బులు తీసుకొని ఉద్యోగం తెప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారు. నాకు న్యాయం చేయండని బొల్లవరం స్వాములు అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).2021 సంవత్సరంలో పాతమడుగుల గ్రామ పొలిమేర నందు రెండు ఎకరాల భూమిని 8 లక్షల రూపాయలకు లక్ష్మీ నరసయ్య,మద్దిలేటి, కస్తూరయ్య, మధుబాబు వ్యక్తులు నాకు అమ్మడం జరిగింది. సదరు భూమిని వేరే వ్యక్తులకు విక్రయించి నన్ను మోసం చేసినారని పాతమడుగుల గ్రామానికి చెందిన జి. పుల్లయ్య అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నా కారును వై ఆర్ ఎస్ నగర్ లో నివాసం ఉంటున్న కె.బ్రహ్మానంద రెడ్డి అను వ్యక్తి తీసుకొని వెళ్లి బాడుగ ఇవ్వకుండా కారు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని శ్రీనివాసరెడ్డి అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు వచ్చిన ఫిర్యాదులపై అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ త్వరలో సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

## సూది మందు వికటించి రోగి రమణ మృతి.

### ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం.
### ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే మృతి.
### డాక్టర్ల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన.



**పల్లె వెలుగు నంద్యాల.** కొలిమిగుండ్ల మండలం చెన్నంపల్లె గ్రామానికి చెందిన రమణ కాలిమీద రాయి పడడంతో గాయపడి నాలుగు రోజుల క్రితం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. వైద్యులు సోమవారం శస్త్రచికిత్స చేయాలని తెలిపారు. అయితే సోమవారం నాడు నర్సు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే రమణ ప్రాణం కోల్పోయాడు. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే శరీరం గట్టిపడి శ్వాస ఆగిపోయిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. బంధువులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డాక్టర్ల నిర్లక్ష్యమే రమణ మరణానికి కారణమని ఆరోపిస్తున్నారు. సాధారణ రోగులు కూడా భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలపై ప్రశ్నలు లేవనెత్తుతూ "చికిత్స కోసం వెళ్లిన ప్రాణం అక్కడే పోతే%ొూ% ప్రజలు ఎక్కడికి వెళ్లాలి" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఆసుపత్రి అధికారులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి.

### పిజిఆర్ఎస్‌కు 222 దరఖాస్తులు.



**పల్లె వెలుగు నంద్యాల.** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిరీ?తకాల పరిమితిలోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిరీ?త కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 2,017, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 539 ఉన్నాయని గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ స్వీకరణ తక్కువ శాతం ఉందని వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత క్షేత్రాధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహిస్తూ లోపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:** 1)గోస్పాడు మండలం, ఎం.చింతకుంట్ల గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకటేశ్వర్లుకు సర్వే నెం.247, 232లో ఉన్న ఒక సెంటు భూమిని గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని సదరు భూమిని ఆన్లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. 2)ఆళ్లగడ్డ మండలం, జి.జంబులదిన్నె గ్రామానికి చెందిన బి.శ్రీరామ్ కు సర్వే నెం.328/బి2లో రెండు ఎకరాలు, సర్వే నెం.328/బి2లో 0.40 ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు, కానీ ఆన్లైన్ లో 2.20 ఎకరాలు మాత్రమే చూపుతోందని అందుకు తగు చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. 3)పాణ్యం మండలం ఎస్పీ కాలనీకి చెందిన నెరవాటి పుల్లమ్మ తన భర్త అనారోగ్యంతో మృతి చెందారని వారి జీవనోపాధి కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 222 మంది అర్జీదారులు తమ సమస్య పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిరీ?త గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ జారీ చేసారు.

## 43 ,50 లక్షలు గదులకు మంజూరు

### తరగతి గదుల శంకుస్థాపనకు భూమి పూజ ....
### టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి,...,




**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 6** నందవరం మండలం సోమల గూడూరు గ్రామం ఎస్సీ కాలనీ లో ఎంపీపీ స్కూల్ లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేనందున విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు ఉపాధ్యాయులు గ్రామ టిడిపి నాయకుడు వెంకటరామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి సమగ్ర శిక్ష అభియాన్ నిధుల నుండి 43.50 లక్షలు మంజూరు చేశారు టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి భూమి పూజ చేశారు అదనపు తరగతి గదుల సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకటరామిరెడ్డి పట్ల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామాంజనేయులు అధికారులు పాల్గొన్నారు



## నేడు డ్రైనేజీ పనులు ప్రారంభం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కు కృతజ్ఞతలు తెలిపిన దళిత ప్రజలు.

**బేతంచెర్ల అక్టోబర్ 6** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ యందు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయండి మహాప్రభో... అనే వార్త గత నెల క్రితం సందిపత్రిక దినపత్రికలో ప్రచురించగా, అందుకు సంబంధిత జిల్లా అధికారులు స్పందించారు. నంద్యాల టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొద్ది శేఖర్, లొద్ది రామమద్దయ్య మరియు కాంట్రాక్టర్ గజ్జల గోపాల్ డ్రైనేజీ కాలువల పునర్నిర్మాణం కొరకు సోమవారం పూజలు నిర్వహించారు. సంబంధిత డ్రైనేజీ కాలువల పనులను పంచాయతీ రాజ్ ఏ ఈ మహేష్ పరిశీలించి పనులు ప్రారంభించారు. అనంతరం టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొద్ది శేఖర్ మాట్లాడుతూ,గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా,మురికి కూపంలో జీవించారని, కూటమి ప్రభుత్వం కాలనీ ప్రజల సమస్యను గుర్తించి, డ్రైనేజీ పునర్నిర్మాణం పనులను చేపట్టామన్నారు. డ్రైనేజీ పునర్నిర్మాణ పనులు చేపట్టినందుకు,డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కు,దళిత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయుడి సన్నిధిలో ఉమ్మడి కర్నూల్ జిల్లాల జడ్జి శేషాద్రి దంపతులు



**పాణ్యం, అక్టోబర్ 6, పల్లె వెలుగు:** మండల పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఉమ్మడి జిల్లాల జడ్జి శేషాద్రి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకృష్ణ,ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ,నారాయణ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు,విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మండపం నందు జడ్జి దంపతులకు స్వామివారి కంకణ ధారణ,పూలమాలలు, శాలువలు,శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు భారీ ఉపశమనం: అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ

### 83 రకాల వస్తువుల ధరలు తగ్గుముఖం నెలకు 5,000 వరకు పొదుపు అయ్యే అవకాశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశవ్యాప్తంగా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయని, ఇది సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ? గారు అన్నారు. సోమవారం ఆయన నాగిరెడ్డి కాలనీ, టెలికాం నగర్ కాలనీల్లోని వ్యాపార దుకాణాదారులకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**సరళీకృత స్లాబులు, పన్ను మినహాయింపు** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో ప్రజల పొదుపు గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ వ్యవస్థను ఇప్పుడు రెండు స్లాబులకు సరళీకరించడం వ్యాపార వర్గాలకు ఉపశమనం కలిగిస్తుందన్నారు. నిత్యావసరాలపై మినహాయింపు: జీఎస్టీ 2.0 సంస్కరణల కింద 47 శాతం నిత్యావసర వస్తువులు పన్ను మినహాయింపు పొందడం సామాన్య ప్రజలకు పెద్ద ఊరటగా కమిషనర్ పేర్కొన్నారు. పొదుపు పెరిగే అవకాశం: సబ్బులు, షాంపూలు, బ్రష్లు, పేస్టులు, దీపురులు, పప్పులు, ఉప్పు, పెన్నులు, పెన్సిళ్లు వంటి నిత్యావసరాలపై పన్ను రద్దు చేయడంతో, ప్రతి కుటుంబానికి నెలకు ?5,000 నుంచి ?20,000 వరకు పొదుపు సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్ ధరలు తగ్గాయి: అలాగే మొబైల్‌ఫోన్లు, టెలివిజన్లు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్లు వంటి వస్తువుల ధరలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు** జీఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించే పన్నులను రహదారులు, రైల్వేలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తోందని ఆర్.జి.వి. కృష్ణ? తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి ప్రవహించనుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్వోలు జునైద్, వాజిద్, ఆర్ఐ రాజు, రసూల్, శివ తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి:

### డీఎంఈ డా. రఘునందన్
### మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్ఓడీలకు ఆదేశంబి
### నర్సింగ్ భవన పనులు వేగవంతం చేయాలని సూచన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)ను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో ముందుండాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డా. రఘునందన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన కర్నూలు జీజీహెచ్‌ను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేసి, సమీక్ష సమావేశం నిర్వహించారు.

**క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో తనిఖీ** డా. రఘునందన్ ముందుగా స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌ను పరిశీలించి, రోగులకు అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకున్నారు. "పేషెంట్లకు నాణ్యమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు. బాధ్యతతో, సేవా భావంతో పనిచేయాలి" అని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. రోగులతో నేరుగా మాట్లాడి చికిత్సా సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు.

**నర్సింగ్ భవన నిర్మాణాలపై సమీక్ష** ఆయన స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని పరిశీలించి, నూతన భవన నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఏపీఎంఎస్ఐడిసి (%ాూ×ణ%) ఇంజనీర్లతో సమీక్షించారు. భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఇంజనీర్లను ఆదేశించారు. అలాగే, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హాస్టల్ వసతులను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లకు సూచించారు.

**హెచ్ఓడీలతో సమీక్ష** అనంతరం డా. రఘునందన్ గారు ఆసుపత్రిలోని అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది సమయపాలన, పరిశుభ్రత, రోగుల పట్ల సేవా భావం వంటి కీలక అంశాలపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అదనపు డీఎంఈ %ు% సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రకాష్ తో పాటు కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, ఇతర డాక్టర్లు, అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలకు “స్వచ్ఛఆంధ్ర అవార్డు”... ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు.





**రుద్రవరం . పల్లె వెలుగు:** రుద్రవరం ఆదర్శ పాఠశాల, జిల్లా స్థాయి “స్వఛ్ఛపాఠశాల అవార్డ్ ” కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, శానిటేషన్ మరియు హైజీన్ పరిరక్షణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందని ఆయన వివరించారు.గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనీయ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.మోడల్ స్కూల్ గౌరవ జేడీ తెహర సుల్తాన మేడం , జిల్లా అధికారి జనార్ధన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్ , ఎం. ఈ. ఓ రాఘవయ్య, ఎంఈఓ లక్ష్మీ , ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థులు, మరియు సిబ్బంది కి,లోకల్ నాయకులకి , పేరెంట్స్ అందరి సహకారంతో సాధించిన విజయం ఇది అని అన్నారు. ఈ అవార్డు మనందరికీ గర్వకారణం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ అవార్డు కొరకు కృషి చేసిన అందరికీ ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.




# ఎరుకుల కాలనీ ప్రజల విద్యుత్ సమస్య పరిష్కారం

### శాసనసభ్యులు పార్థసారథి చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం.
### ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదిక్రిష్ణమ్మ సహకారంతో.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆదోని నియోజకవర్గం ఆదోని పట్టణం ఇంద్రానగర్ లోని ఎరుకుల కాలనీ ఎక్స్టెన్షన్ ఏరియా నందు లో వోల్టేజ్ సమస్యలను ఆ కాలనీ ప్రజలు దృష్టికి తీసుకోనిపోగా ఆదోని ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి వాల్మీకి మరియు ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష?మ్మ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆ వార్డ్ సమస్యలు ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదోని ఏడి పురుషోత్తం మరియు డి 1 ఎ ఈ లోకేష్ సృష్టికి తీసుకెళ్లాగా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే నూతన ట్రాన్స్ఫార్మ్ ను మంజూరు చేసి ఆ వార్డ్ ప్రజలలు ఎమ్మెల్యే పార్థసారథి కృష?మ్మా కృతజ్ఞతలు తెలియచేశారు అనంతరం టీడీపీ రాష్ట్ర నాయకుడు వడ్డెమన్ గోపాల్ మాట్లడుతూ మా సమస్యను పరిష్కరించుటకై సహకరించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె అదికృష?మ్మ కు మా ఏరియా తరపున కృతజ్ఞతలు అని తెలిపారు అనంతరం సబ్ ఇంజనీర్ మునిస్వామి లైన్ ఇన్స్పెక్టర్ వీర రాజులు గోవిందరాజులు విద్యుత్ శాఖ గ్రేట్ టు జె ల్ యం ఈశ్వర్ నాయక్ కాంట్రాక్ట్ రంగస్వామి వీరందరికీ కూడా మా ఇంద్రానగర్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డేమాన్ గోపాల్ దేవేంద్ర వెంకటేష్ గణేష్ స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్....
### ఎస్పై మహమ్మద్ రఫి.
### రూ10,100 నగదు స్వాధీనం.

**రుద్రవరం.పల్లె వెలుగు :** మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి రూ10,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పై మహమ్మద్ రఫీ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నక్కల దీన్నే గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా 9 మంది పేకాట రాయుళ్ల ను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు పేకాటముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పై తెలిపారు.



# అడవులు వన్యప్రాణుల సంరక్షణ చట్టాల పై అవగాహన.... రేంజ్ అధికారి ముర్తుజావలి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** అడవులు వన్య ప్రాణుల చట్టాల అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించినట్లు రుద్రవరం అటవీ రేంజ్ ఆఫీసర్ మూర్తుజావలి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ అనురాగ్ మీనా, వారి ఆదేశాల మేరక సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రిన్సిపాల్ నాగేశ్వరావు సమక్షంలో తువ్వపల్లె గ్రామము లోని ఏపీమోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగముగా అడవులు మరియు వన్య ప్రాణుల సంరక్షణ గురించి మరియు అటవీ చట్టాల గురించి విద్యార్థుల కి అవగాహన కల్పించడం అయినది.అనంతరం విద్యార్థుల కి అడవులు వన్య ప్రాణి సంరక్షణ కి సంబందించి వకృత్వ పోటిలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసులు రెడ్డి , మత్తర్ భాష, రామకృష?, బీట్ ఆఫీసర్లు మదన్ గోపాల్, శ్రీ సురేంద్ర గౌడ్,నరసింహ రెడ్డి , జేమ్స్ పాల్ స్కూల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోండి.

### రుద్రవరం మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి .
### ప్రభుత్వ మద్దతు ధర క్వింటా కు 2400 రూపాయలు ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.



**రుద్రవరం.పల్లె వెలుగు:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండల కమిటీ ఆధ్వర్యంలో వరుసగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల మండలంలో మొక్కజొన్న పంట వేసి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని, అలాగే ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని కోరుతూ తహసిల్దార్, వ్యవసాయ విస్తరణ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గురెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శంకరయ్య, మండల సహాయ కార్యదర్శి పి .నరేష్, శ్రీనివాసరెడ్డి తోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ రుద్రవరం మండలంలో 10వేలఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేసి, ఎకరాకు 35 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి, కౌలు 22 వేల రూపాయలు చెల్లింపు సాగు చేస్తే పంట చేతికొచ్చే దశలో వరుసగా అధిక వర్షాలు కురవడంతో పండిన పంటలు నేలపై పడిపోయి, పొలాల్లో నీళ్లు నిలబడి మొక్కజొన్న పూర్తిగా దెబ్బతింటున్నధని ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను క్వింటా కు 2400 రూపాయలు ప్రకటించడం తప్ప, ఆచరణలో అమలు చేయకపోవడం వల్ల మధ్య దళారులు 1700 నుండి 1900 రూపాయలకు కొనుగోలు చేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నారని, మరోవైపు పంట కోసినటువంటి రైతులు పంట ఆరబెట్టు కొనుటకు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారన్నారు. ఎన్నికల సమయాల్లో రైతుల అభివృద్ధిగురించి మాట్లాడే పాలకులు ప్రస్తుతం రైతాంగం పడే బాధల్ని, ఇబ్బందుల్ని చూసి పలకరింపు కైనా రాకపోవటం విచారకరం అని, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని, రుద్రవరం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించాలని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మధ్య దళారుల దోపిడీ వల్ల రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు ఆలస్యం చేయకుండా తక్షణం చర్యలు తీసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే దీరెకాలిక చర్యల్లో భాగంగా రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలో పంటలు ఆర బెట్టుకొనుటకు ప్రభుత్వమే ప్లాట్ ఫారమ్స్ ఏర్పాటు చేయించాలని, నూతన సాంకేతిక యంత్రాల ద్వారా త్వరగా పంట ఆరబెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదోని జిల్లా సాధనకై మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

### ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఆదోని పురపాలక సంఘంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదోని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి లోకేశ్వరి నాగరాజు ఆదోని జిల్లా సాధన జేఏసీ తరపున విజ్ఞప్తి చేసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. వారు ఖచ్చితంగా చర్చించి తీర్మానం చేసి పంపుతామని హామీ ఇచ్చారు. చైర్మన్ లోకేశ్వరి మరియు నాగరాజు ధన్యవాదములు . కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసి కన్వీనర్ నూర్అహ్మద్, కోదండ గౌరవ సలహాదారు దస్తగిరి నాయుడు వాల్మీకి, ఆదినారాయణ, ఆదోని జిల్లా సమితి ఆదోని మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.



# శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి, సిఐటియు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ కి వినతి పత్రం అలాగే నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయం లోని స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కెఎండి గౌస్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాద్ లు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో దాదాపు 80 మంది శానిటేషన్ శానిటేషన్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారాని 18, 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు చైతన్య జ్యోతి సంబంధించిన కాంట్రాక్టు బాలనాగిరెడ్డి అనే కాంట్రాక్టర్ అనగా 30 /9 /20 25 తేదీ నాటికి కాంట్రాక్టు పూర్తి అయింది అయితే గత మూడు నెలలుగా వేతనాలు కార్మికులకు ఇవ్వకుండా అదిగో ఇస్తాం ఇదిగో ఇస్తామని మభ్యపెడుతూ మమ్మల్ని మోసం చేసే పద్ధతిలో ఉందని కార్మికులు ఎవరన్నా ఫోన్ చేసి జీతాలు అడిగితే కార్మికులను బెదిరిస్తూ నా నా బూతులు తిడుతూ నువ్వు ఎవరివై నాకు ఫోన్ చేసి అడగడానికి తమాషాలు చేస్తున్నావా అనే పద్ధతిలో కార్మికులను నికులను బెదిరిస్తూ ఉన్నాడని అన్నారు . గత మూడు నెలల నుంచి అనేక సందరాల్లో హాస్పటల్ సూపర్డెంట్ మరియు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు కూడా అదిగో ఇస్తాను ఇదిగో ఇస్తామని మభ్యపెడుతూ కార్మికులను మోసం చేస్తూ టెండర్ పూర్తి అయిన తర్వాత మా దగ్గర డబ్బులు లేవు మేము వేతనాలు ఇవ్వలేము అనే పద్ధతిలో మాట్లాడుతూ కార్మికులను బెదిరిస్తున్నారనీ గతంలో హాస్పిటల్ సూపర్డెంట్ కి అనేకమార్లు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా కాంట్రాక్టు ఏజెంట్ గా ఉన్న వెంకటేశ్వర్ రెడ్డితో వారానికి ఇస్తాము 10 రోజులకి ఇస్తా మని కార్మికులను మోసం చేశారని చెప్పారు. ఈ రోజు మా వేతనాలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నా డనీ వేతనాలు కార్మికులకు వెంటనే ఇవ్వకుంటే సిఐటియు శానిటేషన్ కార్మికులను కలుపుకొని ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులను ఫాతిమా, మహేష్, రాజమ్మ, వెంకటేశ్వరమ్మ, రమణమ్మ, సులోచన, సునీత, హరిప్రియ, మంగమ్మ, లీలావతి తోపాటు మెడికల్ కళాశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్ దారి బురదమయంగా మారింది వర్షం పడితే విద్యార్థులు, ప్రజలకు నరకయాతన!



**బద్వేల్ అక్టోబర్ 6( పల్లె వెలుగు)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్‌లో ఉన్న భాష్యం స్కూల్‌కు వెళ్లే దారి ప్రజలకు నిత్యవేదనగా మారింది. ప్రభుత్వం ఆ రోడ్డును మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ లెవెల్ చేసిన తర్వాత పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రహదారి దారుణ స్థితికి చేరుకుంది. ఇటీవలి వర్షాల కారణంగా రోడ్డంతా బురదమయంగా మారి, నీరు నిల్వవడంతో విద్యార్థులు మరియు వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్‌కు వెళ్లే చిన్నపిల్లలు, బైక్‌పై వెళ్లే తల్లిదండ్రులు పడి గాయపడిన సంఘటనలూ చోటుచేసుకున్నాయి. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఈ దారి దాటడం ప్రజలకు అసాధ్యమవుతుండటంతో, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, రహదారి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను ఈ వీధి ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

### గత నెల రోజుల నుండి విద్యుత్ అంతరాయం.
### పట్టించుకోని విద్యుత్ అధికారులు.
### డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డనాపురం ఉదయ్.




**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలో గత నెల రోజుల నుంచి విద్యుత్ అంతరాయం కలుగుతుంది కావున ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది.ప్రజలు విద్యుత్ సరఫరా లేదని అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పైన తక్షణమే విచారణ చేసి విద్యుత్ అంతరాయం కలగకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అర్ధరాత్రి పూట కూడా విద్యుత్ అంతరాయం కలుగుతున్నటువంటి పరిస్థితి కాబట్టి తక్షణమే ప్రజలకు విద్యుత్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగుందం గ్రామ ప్రజలుగా తెలియజేస్తున్నాము. డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ డి ఎస్ ఎఫ్ అరవింద్ ఆర్ పి ఎస్ ఎఫ్ బాలు మాట్లాడడం జరిగింది.



# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి.

బేతంచెర్ల పట్టణం నందన్న కోటపేట కాలనీని వాసితులకు సోమవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రూబెన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ డిజిటల్ అసిస్టెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి





## ప్రైవేటీకరణ ఆపకపోతే ఉద్యమాలు ఉధృక్తతం చేస్తాం ఏఐఎస్ఎఫ్.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఏవైఎఫ్ కార్యాలయం నందు ఐఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సోమన్న, ఎస్ షాబీర్ బాషా, సిపి పట్టణ కార్యదర్శి టి వీరేష్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర?యాన్ని ఉపసంహరించాలని రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 14 మెడికల్ కళాశాలలకు శంకుస్థాపన చేశారని అన్నారు. రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వుల్ని తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి బీ–కేటగిరీ రూ.12 లక్షలకు, సీ కేటగిరి రూ.25 లక్షలకు విక్రయించడం వల్ల అనేకమంది పేద ప్రతిభా విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాడు తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో జరిగిన యువగళం పాదయాత్రలో తాము అధికారంలోకి వచ్చాక జీవో నంబర్ 107, 108 ను 100 రోజుల్లోనే రద్దు చేసి వైద్య కళాశాలలను నూరుశాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దీనివల్ల కేవలం నష్టపోయేది విద్యార్థులు మాత్రమే కాదు అనేకమంది పేద వర్గాల ప్రజలు కూడా ఉచిత వైద్యానికి దూరమవుతారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అనాలోచిత నిర?యాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, శ్రీకాంత్, శేఖర్, శివ, మోహన్,వంశీ, సురేష్, గురు, నాగరాజ్, వీరేంద్ర, అర్జున్, హనుమేష్, మహేంద్ర, అఖిల్, జశ్వంత్, సాయి ఈశ్వర్, విష?వర్ధన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆదోని మండలం పెద్ద పెండేకల్లు గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ ఎలి ఉప్పర ఈరమ్మ (56 సంవత్సరాలు) శ్రీకాంత్ (7 సంవత్సరాలు) తీవ్ర గాయాలై కర్నూలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని విషయం తెలుసుకున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని, డాక్టర్ ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించడం జరిగింది, గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి ఇన్సూరెన్స్ ద్వారా రావాల్సిన నగదును త్వరగా ఆ కుటుంబానికి వచ్చే విధంగా ఏజెన్సీ వారితో మాట్లాడుతానని తెలిపారు, అనంతరం ఆ కుటుంబానికి పరామర్శిస్తూ కర్నూల్ లోనే ఉంటానని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఆ కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు.



## ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కొత్తపల్లి. 6...అక్టోబర్, పల్లెవెలుగు,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద అన్నగారు ప్రజల కోసం నిత్యవసర వస్తువుల పంపిణీ లో భాగంగా ప్రతి ఒక్కరికి పౌరసరఫరాల శాఖ నుండి రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తజయసూర్య గారి ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో టిడిపి మండల నాయకులు నారపు రెడ్డిలి సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూతులు ఇన్చార్జి లక్ష్మణ గౌడ్ రమణారెడ్డి కిరణ్ రెడ్డి షరీఫ్ బాషా వీఆర్వో వేణుగోపాల్ మద్దిలేటి జయసింహ నరసింహ అచ్చన్న పుల్లమ రాజు డీలర్ గోవిందు రేషన్ దుకాణాల ద్వారా పాత రేషన్ కార్డుదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో రేషన్ షాపు నిర్వహించాలి

## రెండవ వార్డ్ బావజీపేట కౌన్సిలర్ సురేష్.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆదోని బావాజీపేట రెండవ వార్డ్ విషయమై ఆదోని సబ్ కలెక్టర్ ద ృష్టికి మీకోసం కార్యక్రమం సందర్భంగా పౌర సరఫరాలను (రేషన్ స్టోర్) విషయమై ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ వాల్మీకి పార్థసారథి ద ృష్టికి మరియు సబ్ కలెక్టర్ ద ృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది బావాజీ పేట రెండో వార్డ్ సంబంధించిన రేష న్ షాపు ప్రశాంత్ నగర్ లో ఉండడం వలన వార్డు ప్రజలకు రేషన్ తెచ్చుకోవడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడం వలన ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి మా వార్డులో స్టోర్ ఉండేటట్లు వార్డు ప్రజలు కోరిక మేరకు మా వార్డులో ఉండేటట్లు చూడాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను ఏవి సురేష్ వార్డ్ కౌన్సిలర్, బిజెపి ఆదోని నార్త్ పట్టణ ఉపాధ్యక్షుడు.




# పోరుమామిళ్లలో టపాసుల షాపులు, గోదాములపై పోలీసులు తనిఖీలు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 6: పల్లె వెలుగు** దీపావళి సీజన్ నేపథ్యంలో పోరుమామిళ్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండా రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు మండల పరిధిలోని టపాసుల అమ్మక కేంద్రాలు, గోదాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టపాసుల వ్యాపారులు మరియు గోదాముల యజమానులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**పోలీసు అధికారులు ఇచ్చిన సూచనలు:** అన్ని పటాకుల షాపులు లైసెన్స్ పొందిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేయాలి. గోదాములు జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉండరాదు. షాపుల వద్ద ఫైర్ ఎక్స్టింగ్విషర్, ఇసుక బకెట్లు, నీటి బారెల్లు తప్పనిసరిగా ఉంచాలి. విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండాలి. ధూమపానం, మంటలు వెలిగించడం, మొబైల్ వినియోగం నిషేధం. షాపుల వద్ద హెచ్చరిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలి. గోదాములు మరియు షాపుల మధ్య సురక్షిత దూరం పాటించాలి. ఫైర్ సర్వీస్, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతి లేకుండా పటాకుల నిల్వ, విక్రయం చేయరాదు. చిన్న పిల్లల చేత పటాకుల నిర్వహణ జరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి. భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీ డి. శ్రీనివాసులు హెచ్చరించారు.



# చెత్త కుప్పలు లేని జిల్లాగా తీర్చిదిద్దండి.




## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను క్రమంగా నిషేధించాలి.

## ద్రవ, ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణకు శ్రీకారం చుట్టండి.

## ఇంట్లో చెత్తతో మనమే కంపోస్ట్ తయారు చేసుకోవాలి.

## 165 గ్రామాల్లో భూగర్భజలాల మట్టాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల.** స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సత్సంకల్పంతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం పీజీఆర్ఎస్ హాల్లో స్వఛ్ ఆంధ్రా అవార్డ్స్%--%2025 జిల్లా స్థాయి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీపీవో లలితాబాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డోన్ మున్సిపల్ చైర్పర్సన్ రాజేష్, నంద్యాల ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో నంద్యాల జిల్లాలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా స్వఛ్ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ చురుకుగా పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని తీర్మానించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్రమంగా అమలు చేసి, తరువాత దాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని రెండవ తీర్మానంగా నిర?యించారు. ద్రవ, ఘన వ్యర్థాలను వేరుగా వర్గీకరించేందుకు శ్రీకారం చుట్టాలని మూడవ తీర్మానంగా నిర?యించారు. జిల్లాలోని మెప్మా మరియు డీఆర్డీఏ ఆధ్వర్యంలోని మహిళా స్వఛరేద సమూహాల ద్వారా ఇంట్లోనే చెత్తతో కంపోస్ట్ తయారీని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని నాలుగో తీర్మానం, నీటి మట్టాలు తగ్గిపోయిన 165 గ్రామాల్లో భూగర్ జలాలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక రీచార్జ్ నిర్మాణాలు చేపట్టాలని ఐదవ తీర్మానంగా సూచించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అవార్డులు సాధించిన సంస్థలు రాష్ట్రస్థాయి అవార్డులను లక్ష్యంగా పెట్టుకుని మరింత క ృషి చేయాలని కలెక్టర్ కోరారు. రాష్ట్రాన్ని స్థిరమైన, సుస్థిరమైన, ఆరోగ్యకరమైన స్వరా?ంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆమె గుర్తుచేశారు. ఇందులో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వఛరేద్ర కార్యక్రమంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుతున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను రోడ్లపై లేదా డ్రైన్లలో వేయకుండా సామాజిక ప్రదేశాల్లో స్వఛతే పాటించాలని సూచించారు. నంద్యాల జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నందున వాటిని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులకు ఆహ్లాదకర అనుభవం కలిగించేందుకు క ృషి చేయాలని చెప్పారు. అదేవిధంగా స్మశాన వాటికల అభివ ృద్ధికి, వాటికి సరైన రహదారులు ఏర్పాటుకు కూడా చర్యలు చేపడతామని తెలిపారు. నంద్యాల మున్సిపల్ డంపింగ్ యార్డ్ 17 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఇటీవల కాలంలో 6 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి 520 మొక్కలను నాటినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం, స్వఛ్ ఆంధ్రా అవార్డ్స్%--%2025 లో రాష్ట్ర స్థాయిలో “మన ఊరు %--% మన గుడి %--% మన బాధ్యత” స్వఛరేద సంస్థ అవార్డు లభించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే, జిల్లాలో వివిధ విభాగాల్లో మొత్తం 51 అవార్డులు సాధించిన నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మేమెంటోలు, సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి, వారిని శాలువాలతో సత్కరించారు. జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన సంస్థలు, విభాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిస్వఛ్ గ్రీన్ అంబాసిడర్స్ (5): జూపాడుబంగ్లా, పాణ్యం, కోయిలకుంట్ల, బనగానపల్లి, ఉయ్యాలవాడ మండలాలు. స్వఛతే ఎన్జీవోలు (2): మహమ్మద్ రఫీ సోషల్ ఎన్జీవో, నంద్యాల నవనిర్మాణ సమితి. స్వఛతే బెస్ట్ వారియర్స్ (5): నంద్యాల, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపాలిటీలు. స్వఛ్ అంగన్వాడీలు (5): బండి ఆత్మకూరు, బొల్లవరం, చిన్నవంగలి, కాకనూరు, యాలూరు.

**స్వఛ్ బస్ స్టేషన్: కోయిలకుంట్ల.** స్వఛ్ ప్రభుత్వ కార్యాలయాలు (3): నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నంద్యాల, జలవనరుల శాఖ నంద్యాల. స్వఛ్ గ్రామపంచాయతీలు (5): బనగానపల్లి, కోయిలకుంట్ల, కౌలూరు, పాండురంగాపురం, పాణ్యం. స్వఛ్ ఆసుపత్రులు (3): బనగానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డోన్ ఏరియా ఆసుపత్రి, గవర్నమెంట్ అర్బన్ డెవలప్మెంట్ ఆసుపత్రి బనగానపల్లి. స్వఛ్ హాస్టల్స్ (4): సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ జూపాడుబంగ్లా, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగ ృహం గడివేముల, పోస్ట్ మెట్రిక్ బాలుర వసతిగ ృహం నంద్యాల, జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల బాలికల హాస్టల్ సున్నిపెంట. స్వఛ్ పరిశ్రమలు (2): జయ జ్యోతి సిమెంట్ బనగానపల్లి, అగ్రి సోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉడుములపాడు (డోన్). స్వఛ్ పరిశ్రమలు (%మీవీజు%) (3): ప్రేసీ ఫాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ బేతంచర్ల, నీలకంఠేశ్వర సీడ్ కార్పొరేషన్ చాబోలు, ఓం దుర్గా రైస్ మిల్ నందిపల్లె.

**స్వచ్ఛ మున్సిపాలిటీ: నంద్యాల.**

రెసిడెన్షియల్ స్కూల్: ఏపీ ఎస్డబ్ల్యూ ఆర్ఎస్ బాయ్స్ జూపాడుబంగ్లా.

**స్వచ్ఛ రైతు బజార్:** బనగానపల్లి రైతు బజార్.

స్వఛ్ పాఠశాలలు (5): మండల ప్రజా పరిషత్ ఎస్టీ స్కూల్ ఉమ్మాయిపల్లి, మండల ప్రజా పరిషత్ స్కూల్ దుద్యాల, పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ స్కూల్ కొణిదెల, ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ కోయిలకుంట్ల.

స్వఛ్ విలేజ్ ఆర్గనైజేషన్లు (5): బన్నూరు, బుక్కాపురం, ఉంగరానికుండ్ల, సిరివెళ్ల, వడ్లరామాపురం. అనంతరం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వఛరేద్ర సాధన కోసం క ృషి చేసిన వారికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేస్తున్న రాష్ట్ర స్థాయి స్వఛ్ ఆంధ్రా అవార్డ్స్ – 2025 ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు.





# వడ్డెర జాతి వీరుడు వడ్డే ఓబన్న గారి 179వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు.

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల మండలం గడిగరేవుల గ్రామంలో అఖిల భారత ఒడ్డె ఓబన్న సేవాసమితి ఆధ్వర్యంలో మొదటితరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న గారి 179 వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. స్వాతంత్రం కోసం తన మిత్రుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఓబన్న గారు బ్రిటిష్ వారితో చివరి శ్వాస వరకు వీరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయస్సులోనే వీరమరణం చెందారు. బానిసలుగా బ్రతుకుతున్న ప్రజలకు వడ్డే ఓబన్న గారి పోరాటం నేటి తరాల వారికి సూర్తిదాయకం. నేడు వడ్డే ఓబన్న గారి వర్ధంతి సందర్భంగా వారిని వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని మనసూర్తిగా కోరుకుంటూ ఘణ నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెర పెద్దలు డెరంగుల రమణ,గోగుల జమ్ములు,%ఊ% వెంకటేశ్వర్లు,పల్లపు జమ్ములు,నంద్యాల జిల్లా అధ్యక్షులు బివిఎన్ రాజు, జనరల్ సెక్రటరీ కేతన సురేష్ మరియు వడ్డెర యువకులు పాల్గొన్నారు... జై వడ్డెర.....జోహార్ ఓబన్న....



# సూపర్ జీఎస్టీతో అందరికీ మేలు.





**మహానంది, పల్లె వెలుగు** సూపర్ జీఎస్టీతో అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు.నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివరి?ంచారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య,మండల మాజీ అధ్యక్షులు ఉల్లి మధు, గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, మండల యూనిట్ ఇంచార్జి రాముడు గౌడ్, ఓ ప్రతాప్ రెడ్డి,తెలుగంగ 9 బ్లాక్ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పొదుపు మహిళలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పర్వతాపురం రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

### ఆదోని పట్టణం నుండి పర్వతాపురం ఏరియా వరకు అధ్వానంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలి డివైఎఫ్ఐ.




**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఈరోజు సబ్ కలెక్టర్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం డివైఎఫ్ఐ సిఐటియు నాయకులు వెంకటేష్,తిప్పన్న మాట్లాడుతూ ఆదోని పట్టణానికి పర్వతాపురం ఏరియా నుంచి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉందని అదే విధంగా రోజు వారి పట్టణానికి వచ్చే కూలీల ద్విచక్ర వాహనాలకు మరియు ఆటోలకు రాత్రి వేళలో ప్రమాదాలు కూడా జరిగాయని దీన్ని ద ృష్టిలో ఉంచుకొని పట్టణం నుంచి పర్వతాపురం ఏరియా వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని వారు సబ్ కలెక్టర్ కోరారు.

## తాగునీరు లేక తల్లడిల్లిన అర్జీదారులు

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 6** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారం యంత్రాంగం, అర్జీదారులు పాల్గొన్నారు. త్రాగేందుకు నీరు లేకపోవడంతో ఇటు అధికారులు అటువార్చిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిబీపీ షుగర్ తదితర సమస్యలతో ఉన్నవారు దాదాపు నాలుగు గంటలసేపు ఈ కార్యక్రమానికి హాజరవుతుండడంతో వారికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా సబ్ కలెక్టర్ స్పందించి తగిన సౌకర్యం కల్పించాలని వర్జిదారులు కోరుతున్నారు.

# అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయాలి - రాష్ట్ర మంత్రులు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ..అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు.సోమవారం నగరం లోని స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లాలో ప్రధాన మంత్రి పర్యటనపై మంత్రులు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 3 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, జీఎస్టీ సంస్కరణలు, జిల్లా అభివ ృద్ధి గురించి సమావేశంలో వివరిస్తారన్నారు.. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారని మంత్రి తెలిపారు..కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధాని పర్యటన విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. వేదిక, బస్సుల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సభ నిర్వహణకు వీలుగా రోడ్ల కనెక్టివిటీ పెంచే విధంగా చూడాలని ఎస్ ఈ లను ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బహిరంగ సభ నిర్వహణ లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని, సభను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో ఉమ్మడి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేస్తామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థ సారథి తదితరులు సభ విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు..బస్సుల పార్కింగ్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పాణ్యం, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు సూచించారు.కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ .సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రధాని పర్యటన ఏర్పాట్ల గురించి మంత్రులకు వివరించారు. అనంతరం సభ నిర్వహణ ప్రదేశాలను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించారు.. గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ కు గల వీలును పరిశీలించారు.అనంతరం గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ ప్రదేశాల వద్దకు వెళ్ళి, మంత్రులు, అధికారులు పరిశీలించారు.ఈ సందరరేగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించామన్నారు... దేశ వ్యాప్తంగా జీఎస్టీ లో అనేక కొత్త రిఫార్మ్స్ (సంస్కరణలు) తీసుకొని వచ్చి, పేదవారికి దాదాపుగా 2 లక్షల కోట్ల రూపాయల భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు.. నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గాయన్నారు... సామాన్యుడు వాడే వస్తువుల ధరల నుండి మధ్య తరగతి వారు వాడే ఫ్రిడ్జ్, ఏసీ ల మీద కూడా ధరలు తగ్గించడం జరిగిందన్నారు... సామాన్యుడి మీద భారం తగ్గించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందన్నారు .. జీఎస్టీ ధరల తగ్గింపు ద్వారా దేశంలోని, రాష్ట్రంలోని ప్రతి ఒక కుటుంబానికి లాభం చేకూరుతుందన్నారు.. ఈ విషయాన్ని ప్రజలకు వివరించేందుకు దాదాపుగా 3 లక్షల మంది ప్రజలతో కర్నూలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం సంతోషంగా ఉందని మంత్రి వివరించారు...సభ నిర్వహణ ప్రదేశాన్ని ఫైనలైజ్ చేసి, ఏర్పాట్లు మొదలు పెడతామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్ఎల్సీలు బిటి నాయుడు, బీద రవిచంద్ర, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష? వర్ధన్ రెడ్డి, డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, టీడీపీ పార్టీ మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ పార్టీ ఆలూరు ఇంచార్జి జ్యోతి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు,బిజెపి, జనసేన కో ఆర్డినేటర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## 20 వసంతాలు పూర్తి చేసుకున్న సమాచార హక్కు చట్టం

### వైయస్సార్ పార్టీ జిల్లా విభాగం నాయకులు కొట్టాల రాజు.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆలూరు న్యూస్ సమాచారం హక్కు చట్టం 2005 లో ప్రారంభమై ఇప్పటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా సామాన్యులకు వజ్రాయుధం అని సమాచార హక్కు చట్టం వైఎస్ఆర్ పార్టీ జిల్లా విభాగం కొట్టాల రాజు అన్నారు సమాచార హక్కు చట్టం 20వ జాతీయ వార్షికోత్సవం సందరరేగా సందరరేగా ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం ప్రతి ఒక్కరికి అవగాహన గ్రామాల్లో మండలంలో ఉండాలని కోరారు.

## సుప్రీంకోర్టులో సీజేఐపై దాడి యత్నం హేయం: ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్లే లాయర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం డిమాండ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతుండగా, డయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) గవాయ్‌పై విసిరేందుకు ప్రయత్నించిన లాయర్ తీరును యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనతో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్లైందని ఫోరం వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ, కార్యదర్శి బి. చిన్న రామాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**బ్లాక్ డే ప్రకటించాల్సిన అవసరం** సాధారణ ప్రజలకు న్యాయ కేంద్రాలు న్యాయం చేకూరుస్తాయని పేర్కొన్న యూజేఎఫ్ నాయకులు, చట్టాలు తెలిసిన ఒక లాయర్ ఈ విధంగా వ్యవహరించడం తగదని అన్నారు. లాయర్ తీరు చూస్తే మతోన్మాదుల కుట్రలను పాటిస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు.నేటి ఘటనను దేశ చరిత్రలో చీకటి రోజుగా అభివరి?స్తూ, ఈ సందరరేగా 'బ్లాక్ డే' ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు డిమాండ్ చేశారు.

**కఠిన చర్యలకు డిమాండ్** సుప్రీంకోర్టు సీజేఐపై జరిగిన దాడి యత్నంను ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, మేధావులు, విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాలని యూజేఎఫ్ కోరింది. అదేవిధంగా, దాడికి ప్రయత్నించిన ఆ లాయర్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గర్జప్ప మ ృతి పార్టీకి తీరని లోటు

### నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప.



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 6** తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజారి గర్జప్ప స్వర్గస్తులయ్యారు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అందించడం జరిగింది.వారి ఆత్మకు శాంతి చేరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారు,రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బసవరాజు, నాగరాజు, సయ్యద్ బాషా, నాగప్ప, సిద్ధ పాల్గొన్నారు.

## జంతువులను వేటాడితే శిక్ష తప్పదు.



**మహానంది, పల్లె వెలుగు** అడవి జంతువులను వేటాడితే వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని చలమా సెక్షన్ ఆఫీసర్ జి. విజయవర్ధన్ హెచ్చరించారు.సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వన్యప్రాణి వారోత్సవంలో భాగంగా వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ..అటవీ జంతువులను హాని కలిగించరాదని,వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు.వన్యప్రాణుల సంరక్షణ,వాటి ఆవశ్యకత, పర్యావరణ సమతుల్యత, అంతరించిపోతున్న జాతుల వల్ల మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉండడంపై గ్రామస్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గాజులపల్లె బీట్ ఆఫీసర్ కె. మద్దిలేటి స్వామి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకుడు మ ృతి దేహానికి పూలమాలు..



**కోసిగి, అక్టోబర్ - 06 (పల్లె వెలుగు):** మండలం మాజీ అధ్యక్షులు ఆది నారాయణ శెట్టి కుమారుడు విష?రాజ్ నిన్నటిరోజున గుండె సమస్యతో బెంగుళూరు హాస్పిటల్ మరణించారు ఆ విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ సోదరులు సింగల్ విండో చైర్మన్ ఎన్.రామక ృష? రెడ్డి నియోజకవర్గం కూటమి నాయకులతో కలిసి బళ్ళారి లో ఉన్నా విష? రాజ్ బౌతికాకాయానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. అనంతరం ఆదినారాయణ శెట్టి కుటుంబానికి ధైర్యం చెప్తూ అన్ని విధాలుగా ఆ దేవుడు అండగా ఉంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల నాయకులు ముత్తురెడ్డి గారు,గోపాల్ రెడ్డి,సతీష్ నాయుడు గారు,తోవి రామక ృష?, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న,వక్రని వెంకటేష్, సాతనూరు కోసిగియ్య,సొసైటీ డైరెక్టర్ మాలపల్లి లక్ష్మన్న,నాడిగినేని తాయన్న,వందగళ్లు కోసిగియ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.



## ప్రతి ఒక్కరూ వాల్మీకి జయంతి జరుపుకోవాలని

### ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సమితి ఆదోని అధ్యక్షులు వాల్మీకి వీరేష్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 6** వాల్మీకి పెద్దలకు అలాగే వాల్మీకి సహోదరులకు ముందుగా వాల్మీకి జయంతి శుభాకాంక్షలు, రేపు అనగా 7-10-25 వాల్మీకి జయంతి సందర్భంగా ప్రతి గ్రామల్లో, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కార్యాలయాల్లో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకోవాలని మీ వీరేష్ వాల్మీకి ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సమితి ఆదోని అధ్యక్షులు జై వాల్మీకి చేయి చేయి కలుపుదాం ఎస్ టి రిజర్వేషన్ సాధించుకుందాం జై వాల్మీకి.

## ఆళ్లగడ్డ మండలంలో దారుణ హత్య




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఆర్ క ృషా?పురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మేడపై నిద్రిస్తున్న ఓలమ్మ (40) అనే మహిళను భర్త శేషగిరిరావు ఇటుకలతో తలపై కొట్టి, మేడ పైనుంచి తోసి హత్య చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. భారీ అక్రమ సంబంధం కలిగి ఉందన్న అనుమానంతో ఈ హత్యకు పాల్పడినట్లు సీఐ తెలిపారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పల్లె వెలుగు

మంగళవారం 07-10-2025

# అక్టోబర్ 16 తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





## ఆయా శాఖల అధికారులకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలి ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అక్టోబర్ 16 తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నన్నూరు సమీపంలోని మయూరి గార్డెన్స్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు స్థల పరిశీలన చేసి వేదిక, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేసే అంశంపై అధికారులతో చర్చించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన ను ప్రతిష్టాత్మకంగా భావించి విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. 16వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రధానమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారని, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు ఈ సభలో పాల్గొంటారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉందని, శక్తి సామర్థ్యాలన్నీ ఉపయోగించి, రాత్రింబవళ్లు పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. దేశమంతా ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాలపై ద ృష్టి కేంద్రీకరిస్తారని, అందువల్ల కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని, చాలా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి యూనియన్, స్టేట్ మినిస్టర్ లందరూ పాల్గొంటారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక, బ్యారికేడింగ్ , సభలో పాల్గొనే ప్రజలకు టాయిలెట్ సౌకర్యము, తాగునీరు, భోజన వసతి, విద్యుత్తు, హెల్త్, పారిశుద్ధ్యం అన్ని విధులను ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధంగా, సక్రమంగా, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేయాలని స్పెషల్ ఆఫీసర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ సభ నిర్వహించే ప్రాంతం హెలిక్ పేడ్ వివిఐపి పార్కింగ్ వీఐపీ పార్కింగ్ పబ్లిక్ పార్కింగ్ అన్ని విధులను సక్రమంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి జెసిబి లు రేపటికి వస్తాయని, ఇప్పటినుంచి పనులను ప్రారంభించాలని అధికారులు ఆదేశించారు మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ముళ్ళ పొదలను తీసేయడం, పవర్ సప్లై, రోడ్ల నిర్మాణం తదితర పనులని ఈ నెల 9 వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, మెడికల్ కిట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలి.. ఎఐకెఎస్



**కోసిగి, ఆక్టోబర్ - 06(పల్లె వెలుగు):** సిపిఐ రైతు సంఘం పిలుపు మేరకు అన్ని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతు సంఘం మండల అధ్యక్షులు పి.తాయన్న అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి ఎం.గోపాల్ మాట్లాడుతూ కోసిగి మండలంలో వర్షాలు సకాలంలో వచ్చినందున రైతులు అన్ని రకాల పంటలను కొన్ని సాగు చేశారు. మంచి పంటలు వస్తాయని ఆశించిన సమయంలో ఆగస్టు చివరి వారం నుండి సెప్టెంబర్ దాకా వర్షాలు కురవడంతో రైతులు వేసిన ప్రధాన పంటలు ఉల్లి పత్తి చెనక్కాయలు వర్షాలు రావడంతో భూమిలోని కుళ్ళిపోయింది. కోసిగి మండలంలో అన్ని గ్రామాల్లో పంటలు అరా కొరగా పండిన అమ్మడానికి వెళ్తే కనీస మధు ధర లేకపోవడంతో పంట పొలంలో మార్కెట్ పోరా పోసి పోవడం బాధాకరం ఉల్లి పంటకు లక్ష నుండి 1,50,000 వరకు పెట్టుబడి పెట్టారు పూర్తిగా నష్టపోవడం రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు సాగు పెట్టుబడి కోసం బ్యాంకులో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు దగ్గర అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టారు కానీ ఇంత జరుగుతున్న ప్రభుత్వాధికారులు కానీ పాలకులు కాని ఏమి పట్టించుకోవడం లేదు ఈ సమస్య తమది కాదన్నట్లు చూస్తూ పోతున్నారు కానీ క్షేత్ర స్థాయిలో దిగి పంటలు పరిశీలన చేసిన అధికారులు ఒక్కరు కూడా లేరు ఒక అధికార పార్టీ ప్రజాప్రతినిది కూడా పరిశీలన చేయలేదు సానుభూతి కూడా చూపలేదు వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఫజల్ బీమా పథకాన్ని పూర్తిస్థాయిలో వర్తింపజేసి రైతులు తీసుకున్న బ్యాంకులో పంట రుణాలు మాఫీ చేయాలి. ఒక ఎకరానికి పత్తి పంట కు చెనక్కాయలకు అడపదడపా కనీసం 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగింది అంతర్గత పంటలు కూడా తీవ్రంగా నష్టపోవడం జరిగింది అందుకు కావున ప్రభుత్వం స్పందించి అన్ని రకాల పంటలకు ఎకరాకి 50 వేల రూపాయలు నష్టపరం చెల్లించాలని అదేవిధంగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు సముగ్రా పంట నష్టపోయిన రైతులు జాబితా తయారు చేసే న్యాయం చేయాలని అదే విధంగా 55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు పించను 10000 రూపాయలు కల్పించాలని చాలా గ్రామంలో పంటల పైన ఈ క్రాపింగ్ బుకింగ్ వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలో చేయలేదు మరికొన్ని గ్రామాల్లో అయితే కనీసం క్రాప్ బుకింగ్ చేసే అధికారులు కూడా లేరు పంట ఇన్సూరెన్స్ పూర్తి స్థాయిలో వర్తింప చేయాలి బ్యాంకు లోన రైతులు తీసుకున్న పంట రుణాలు మూడు లక్షల రూపాయల వరకు మాఫీ చేసి కొత్త పంట రుణాలు ఇవ్వాలని కోసిగి మండల వ్యవసాయ అధికారి వినత పత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు ఓంకార్ స్వామి, పరశురాముడు. రైతు సంఘం నాయకులు వీరేష్, గుర్రాల వీరేష్, సిద్ధప్ప, చార్లెస్ వివిధ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో వాల్మీకి జయంతి వేడుకలు తప్పనిసరి: డీఈఓ శ్యామ్యూల్ పాల్

## నైతిక విలువలను వివరించాలని ఆదేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో అక్టోబర్ 7వ తేదీ, అంటే మంగళవారం నాడు, వాల్మీకి జయంతి వేడుకలను తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎస్. శ్యామ్యూల్ పాల్ ఆదేశించారు. రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ఒక అత్యవసర ప్రకటనలో తెలియజేశారు.

**జీవిత విశేషాలు, నైతిక విలువలు** వాల్మీకి జయంతి సందర్భంగా విద్యార్థులకు మహాకవి వాల్మీకి జీవిత విశేషాలు, అలాగే రామాయణం నుంచి విద్యార్థులు తెలుసుకోవాల్సిన నైతిక మరియు మానవతా విలువలు గురించి వివరించాలని డీఈఓ సూచించారు.

**నివేదిక సమర్పణ తప్పనిసరి** ఈ కార్యక్రమం అనంతరం, ఆ రోజునే తమ పరిధిలోని డిప్యూటీ డీఈఓలు, మండల విద్యాధికారులు (ఎంఈఓలు), మరియు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు (సీహెచ్ఎంలు) కార్యక్రమ నివేదికను వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి సమర్పించాలని డీఈఓ శ్యామ్యూల్ పాల్ ఆదేశించారు. ఈ ఆదేశాలను జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వ పరిపాలనలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డ్స్ పంపిణీ..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని కార్యక్రమం పాణ్యం శాసనసభ్యురాలు.శ్రీమతి చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారం దుర్వేసి గ్రామం లో.. లికూటమి ప్రభుత్వం లో తీసుకొచ్చిన.. స్మార్ట్ రేషన్ కార్డులను సులభమైన పంపిణీ: రేషన్ దుకాణాలలో వస్తువుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. మోసాల నివారణ: డిజిటల్ ధ ృవీకరణ ద్వారా లబ్ధిదారులను సరిగ్గా గుర్తించి, అనర్హులు లబ్ధి పొందకుండా నివారిస్తుంది. వ ృద్ధులు మరియు వికలాంగులకు సౌలభ్యం: వ ృద్ధులు, వికలాంగుల వంటి ప్రత్యేక వర్గాల వారికి నేరుగా వారి ఇళ్ల వద్దకే కార్డులను అందిస్తారు. ఆన్‌లైన్ సేవలు: స్మార్ట్ కార్డులతో రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లు మరియు డిజిలాకర్ ద్వారా కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడం సులభం అవుతుందిఅని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోటీడీపీ నాయకులు.పాణ్యం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు.అంగజాల క్రిష? యాదవ్‌లి. పాణ్యం మార్కెట్ యార్డ్ చేర్మెన్. శ్రీమతి. అంగజాల గీత యాదవ్ ..టీడీపీ మహిళా అధ్యక్షురలు. ద్వారం హైమావతమ్మ . వైస్ లిసర్పంచ్. పోతిరెడ్డి రామక ృష? రెడ్డి గడిగారేవుల %మీా% ట్యాంక్ చేర్మెన్. లిఅంగజాల శ్రీనివాస్ యాదవ్ పోతిరెడ్డి గోపాల్ రెడ్డి .మిల్లన్న గారి. శ్రీనివాస్ రెడ్డి. వీఆర్వో సచివాలయం సిబ్బంది.తలరులు. లిఈ కార్యక్రమం గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు...

# అధిక వర్షాలు వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 6** ఆదోని మండలంలో గత రెండు నెలలుగా కుడుస్తున్న అధికారులు వల్ల పత్తి వేరుశనగ ఉల్లి టమోటా మిర్చి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్రమైన నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట అధిక వర్షానికి దెబ్బతిని దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అందుకోసం రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన అన్నారు. ఇంత వర్షాలు కురిసి నష్టం జరుగుతున్న ప్రభుత్వం అధికారులు మాత్రం ఇప్పటివరకు పంట నష్టాన్ని అంచనా వేయకపోవడం దారుణమని అన్నారు.వచ్చిన అరకోర పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు క్వింటాలుకు 8150 రూపాయలుకు పత్తిని కొనుగోలు చేయాల్సి ఉన్న 6వేలకు మించి పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఉల్లి రైతులకు కూడా పంటవేసిన రైతులందరికీ పరిహారం ఇవ్వాలని ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.2023 24 సంబంధించిన పంట నష్ట పరిహారం మూడు కోట్ల రూపాయలు బకాయిలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం డిప్యూటీ తాసిల్దార్ బాబు గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, జిల్లా కమిటీ సభ్యులు భాష, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి, చిన్న తిక్కన్న, ముత్తన్న, దస్తగిరి బాషా, పాండవుగల్ హనుమంత్ రెడ్డి, రసాయ కార్మిక సంఘం నాయకులు కర? లక్ష్మన్న, సిఐటియు నాయకులు తిప్పన్న, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 16న కర్నూలుకు ప్రధాని మోదీ భద్రత ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

### బాధ్యతగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు డీఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో అక్టోబర్ 16వ తేదీన కర్నూలు జిల్లాలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై సోమవారం రాత్రి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో లైజనింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

**భద్రతా ఏర్పాట్లపై ఆదేశాలు** ఎస్పీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన నిమిత్తం డీజీపీ, ఐజీ, డీఐజీ స్థాయి వంటి వీవీఐపీలు జిల్లాకు వస్తుంటారని, లైజనింగ్ ఆఫీసర్లు, సెక్టర్ ఇన్‌ఛార్జీలు, లైజనింగ్ అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రూట్లు, వసతి, పార్కింగ్ ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్‌పోర్టు, రోడ్డు డైవర్షన్స్, చెక్ పాయింట్లు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. దాదాపు 6 వేల మంది అదనపు భద్రతా సిబ్బంది (ఫోర్స్) జిల్లాకు వచ్చే అవకాశం ఉందని, వారు అక్టోబర్ 13న రిపోర్ట్ చేసుకుంటారని, అక్టోబర్ 14న ట్రయల్ రన్ నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.

**బహిరంగ సభకు భద్రత** జిల్లాలోని నియోజకవర్గాల నుండి బస్సుల్లో ప్రజలు నన్నూరు టోల్ ప్లాజా దగ్గర ఉన్న రాగమయూరిలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు వస్తారని ఎస్పీ పేర్కొన్నారు. బస్సులు ప్రయాణించే రూట్లలో రోడ్డు సరిగా లేని చోట గుర్తించి, ప్రమాదాలు జరగకుండా సరిచేయించాలని, ప్రజలు సురక్షితంగా సభకు చేరుకునేలా రోడ్డు భద్రత పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**డీజీపీ పర్యవేక్షణ** మంగళవారం (రేపు) సాయంత్రం ఏపీ డీజీపీ జిల్లాకు వస్తారని, బుధవారం ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తారని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు బీఆర్ఎస్ మోసాలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి అక్టోబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలను మోసం చేశారని, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. సోమవారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను వెల్లడించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్ల ను 34 శాతం నుండి 23 శాతానికి కుదించి బీసీలను దోకా చేసిందని, వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టి తన ఫామ్ హౌస్ లో మాత్రం కేసీఆర్ వరి పంటను పండించి రైతులను దోకా చేశారు. 317 జీవోను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకుని ఉద్యోగులకు 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తీసుకువచ్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ అందివ్వలేదని ఇలా అనేక మోసాలు చేసిందని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ దోకా కార్డును విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో ఓ రెస్టారెంట్?లో షాకింగ్ ఘటన.. రాగి సంగటిలో బొద్దింక ప్రత్యక్షం!

హైదరాబాద్ నగరంలోని ప్రముఖ రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రుచికరమైన వంటకాలకు పేరుగాంచిన క ృతుంగ రెస్టారెంట్‌లో ఓ వినియోగదారుడికి షాకింగ్ అనుభవం ఎదురైంది. నానక్‌రామ్‌గూడ బ్రాంచ్‌లో ఓ వ్యక్తి ఆర్డర్ చేసిన రాగి సంగటిలో బొద్దింక కనిపించడం కలకలం రేపింది.

# యువ మోర్చా అధ్యక్షులు సునీల్ రెడ్డికి బీజేపీ నాయకుల అభినందన

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడుకు శుభాకాంక్షలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్. సునీల్ రెడ్డి కర్నూలు జిల్లా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.బీజేపీ కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా, నూతనంగా నియమితులైన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొతుకుంట రమేష్ నాయుడు కూడా సభలో కలిసి, వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపినట్లు ఉలిందకొండ రవి పేర్కొన్నారు. నాయకులు రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి, యువతను బీజేపీ వైపు ఆకర్షించడానికి క ృషి చేయాలని ఆకాంక్షించారు.

# అందరికీ స్ఫూర్తి... "స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు"..!







## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - 2025 పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం

**కడపచీఫ్ బ్యూరో నంది పత్రిక, అక్టోబర్ 6 : పల్లె వెలుగు** స్వరా?ంధ్ర, స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వఛ్ఛ ఆంధ్రా పురస్కారాలు... ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సభా భవన్ లో "స్వఛ్ఛఆంధ్ర పురస్కారాలు – 2025" ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితిసింగ్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వఛ్ఛ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం స్వరా?ంధ్ర, స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం అమలు చేస్తున్న "స్వఛ్ఛఆంధ్రా –2025 పురస్కారాలు"... ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు. స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించడం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం స్వఛ్ఛతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దైనందిన మన జీవితంలో నిజమైన హీరోలు ఎవరంటే.. పారిశుధ్య కార్మికుల లే.. అని గర్వాంగా చెప్పుకోవాలన్నారు. వారి సేవలు వెల కట్టలేనివని అభివరి?ంచారు. స్వఛ్ఛతే వైపు ఒక ముందడుగు వేసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వఛ్ఛ అవార్డుల ప్రదానం రాష్ట్రానికే కాదు, దేశానికి ఆదర్శనీయం అన్నారు. ముందుగా రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారికి, 48 జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. స్వఛ్ఛ ఆలోచన అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ప్రతి పౌరుడు స్వఛ్ఛ ఆంధ్ర సాధన వైపు అడుగులేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్ఠంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. భారత దేశం అత్యంత వేగవంతమైన ఆర్థిక అభివ ృద్ధి రేటుతో ముందుకెళు తోందన్నారు. ఈ తరుణంలో మన చుట్టూ వున్న సమాజాన్ని శుచిగా ఉంచుకోవడంలో ఇంకా వెనుకబడి ఉన్నామని చెప్పుకునేందుకు వెనుకడుగు వేయాల్సి వస్తోందన్నారు. ఈ వ్యత్యాసాన్ని.. సమూలంగా మార్చేసి.. గాంధీజీ కలలు కన్న స్వఛ్ఛ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వఛ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర? ఆంధ్రగా, స్వఛ్ఛఆంధ్రగా, మన జిల్లాను స్వఛ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వీయ స్వఛ్ఛతను పాటిస్తూ.. సమాజాన్ని కూడా స్వచ్ఛంగా ఆరోగ్యవంతంగా ఉంచేలా.. చర్యకు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్వఛ్ఛతకు మార్గదర్శకులు మహిళలే అని గుర్తు చేస్తూ.. స్వఛ్ఛసమాజాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని ప్రోత్సహించడంలో జిల్లాలు, సంస్థలు మరియు వాటాదారుల ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను గుర్తించడానికి స్వఛ్ఛ ఆంధ్ర అవార్డులు –2025 అవార్డులు అందివ్వడం గర్వకారణం అన్నారు. వివిధ స్వఛ్ఛతే పరమితులలో పనితీరు మరియు ఇటీవలి స్వఛ్ఛతా హీ సేవా ప్రచారం మరియు నెలవారీ స్వర? ఆంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ఆధారంగా ఈ అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. జిల్లా అంతటా స్వఛ్ఛతే హీ సేవ, స్వఛ్ఛఆంధ్ర, స్వర? ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ అవార్డులు జిల్లాలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని, భవిష్యత్తులో జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు అవార్డులు అందుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరావతి నుండి "స్వఛ్ఛఆంధ్రా – 2025 అవార్డుల ప్రదానోత్సవం" కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. అనంతరం గౌరవ అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి.. జిల్లా అవార్డుల ప్రదనోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్.. పురష్కారాలకు ఎంపికైన వారిని అభినందిస్తూ.. వారి సేవలను అభినందిస్తూ అందరితో ఒక్క నిమిషం పాటు కరతాళ ధ్వనులతో క ృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. అనంతరం అవార్డులకు ఎంపికైన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## ఆరు గ్యారెంటీ పథకాల బాకీ తీర్చమనాలే...

### - బాకీ తీర్చాకే ఓట్లు అడగమనండి

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భూపాలపల్లి అక్టోబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420హమీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హమీలన్నీ నెరవేర్చుతామంటూ 22నెలలైనా ఒక్క హమీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వ ృద్ధులకు వికలాంగులకు పింఛన్‌లు, మహిళలకు రూ.2500లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మాయమాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.



## నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలుడల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు,ఏఆర్వోలు,ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పారేన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలక ృష?, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.



## ఉరుటూరు గ్రామం లో మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



**వీరప్ప నాయున పల్లి అక్టోబర్ 6 పల్లె వెలుగు** కడపజిల్లా, వీరపునాయునిపల్లె మండలము,ఉరుటూరు గ్రామంలో మాల మహానాడు నూతన గ్రామ కమిటీ,మండల కమిటి అన్నవరపు కిశోర్ వర్గం తరపున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త మాసు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కమిటీ లో గ్రామ అధ్యక్షుడువర్ర వినోద్ కుమార్,గౌరవ అధ్యక్షులు గొర్రె శేఖర్, ఏషోబు, రాజేష్

**మండల అధ్యక్షుడు ఇళ్లూరు మనేష్** గౌరవ అధ్యక్షులు దానం, వైస్ ప్రెసిడెంట్ పంబల ఆంజనేయులు, ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవఅధ్యక్షులు ప్రకాశం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గొంగడి కిషోర్, జిల్లా కార్యదర్శి జక్కల మనోహర్ పాల్గొన్నారు. ఉరుటూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమ వంతుగా దళితుల సమస్యలపై ఏక తాటిగా ఉండి న్యాయం కోసం పోరాడతాం అని మాట్లాడారు

## వ్యవసాయ అధికారులకు,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి దువ్వూరు మండల రైతుల విజ్ఞప్తి

**దువ్వూరు అక్టోబర్ 6 పల్లె వెలుగు** మొక్కజొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి రైతులను నిండా ముంచుతున్న వ్యాపారస్తులు 2400/– కనీస మద్దతు ధర ఉన్నా కూడా కేవలం 1500 నుండి 2000 లోపల మాత్రమే కొనుగోలు చేస్తున్నారు అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు దువ్వూరు మండల వ్యాప్తంగా నీలాపురం, దాసరి పల్లె, మూడిండ్లపల్లె, బాలాయపల్లె, మధిరేపల్లె, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, చల్లబసాయపల్లె, మనేరంపల్లె, గుడిపాడు, రామ్ సాయి నగర్, జిల్లెల్ల, భాకరాపురం, వివిధ గ్రామాలలో రైతుల మొక్కజొన్న సాగును విస్తారంగా చేశారు. కోతలు కూడా మొదలయ్యాయి. కేంద్రం మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర గత సంవత్సరంతో పోలిస్తే 175/– రూపాయల పెంచి 2400/– రూపాయల గా చేసింది. కానీ రైతులకు దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి కారణం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని దీనివల్ల వ్యాపారస్తులు అందరూ సిండికేట్ అయ్యి ధర అమాంతం తగ్గించి రైతులను నిండా ముంచుతున్నారని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని దువ్వూరు మండలంలోని రైతులు అధికారులను మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారిని కోరుతున్నారు. వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి పైన రేటు బాగా పలుకుతున్న కూడా కేవలం 1500 నుండి 2000 లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల ఆరుగాలం శ్రమించి పండించిన రైతన్నకు నష్టాలే మిగులుతున్నాయని రైతుల వాపోతున్నారు. మొక్కజొన్న సాగుకు సుమారుగా ఎకరాకు 30 వేల ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. కావున వ్యవసాయ అధికారులు మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2400/–రూపాయల కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ఉమ్మడి కర్నూలు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి దంపతులు ప్రత్యేక పూజలు..!

### ఆలయ ఈవో యం. రామక్రిష్ణ



**ఎస్.కొత్తూరు. అక్టోబర్ 06.** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఉమ్మడి కర్నూలు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక ృష?, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు జడ్జి శేషాద్రి దంపతులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీయం డయాసిస్ ఎయిడెడ్ స్కూల్స్‌లో చట్టవిరుద్ధ నియామకాలు జరిపిన మేనేజ్మెంట్ మరియు సెలెక్షన్ కమిటీ సభ్యులపై విచారణ జరపాలని

**కడప బ్యూరో అక్టోబర్ 6 పల్లె వెలుగు** ఆర్సీయం డయాసిస్ పరిధిలోని ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు నిబంధనలు, అర్హత ప్రమాణాలు అన్నీ ఉల్లంఘించి పలు అక్రమ చర్యలు చోటు చేసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి: నోటిఫికేషన్ విడుదలైన సమయానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెట్ అర్హత లేని వ్యక్తులకు కూడా దరఖాస్తులు స్వీకరించారు. సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను అతిక్రమించి టెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు మాత్రమే నియామకం ఇవ్వాలని ఉన్న నిబంధనను ఉల్లంఘించారు. కొందరు ఒక సబ్జెక్టులో టెట్ అర్హత సాధించినా, వేరే సబ్జెక్టులో నియమించడం జరిగింది, ఇది చట్ట విరుద్ధం. నోటిఫికేషన్‌లో నిర్దేశించిన దరఖాస్తు గడువులో అర్హతలు లేని వీరిని ఉద్దేశపూర్వకంగా భారీ మొత్తంలో లంచం తీసుకుని దరఖాస్తు స్వీకరించారు. ఈ అక్రమ నియామకాల్లో సెలెక్షన్ కమిటీ లోని డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి బ ృందం, మరియు డయాసిస్ ప్రొక్రేటర్ ఫాదర్ సంబటూరు సురేష్, ఫాదర్ తలారి బాలరాజు వీళ్ళ నేరుగా ప్రమేయం ఉన్నారని సమాచారం. ఈ మొత్తం ప్రక్రియ చట్టపరంగా తప్పు మాత్రమే కాదు, పారదర్శక నియామక వ్యవస్థకు మచ్చతెచ్చే విధంగా ఉంది అందువల్ల చట్టవిరుద్ధంగా నిర్వహించిన ఈ నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి. ప్రతి అంశంలో పూర్తి స్థాయిలో జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలి. ఇందులో ప్రమేయం ఉన్న సెలెక్షన్ కమిటీ సభ్యులు మరియు డయాసిస్ ప్రొక్రేటర్‌పై తక్షణ విచారణ చేపట్టాలి. లంచం, అధికారం దుర్వినియోగం, మోసాలు వంటి క్రిమినల్ ఆరోపణలపై కేసులు నమోదు చేయాలి. అర్హతలతో కూడిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నూతన నియామక ప్రక్రియ చేపట్టాలి. ఈ వ్యవహారంలో జరిగిన అవకతవకలకు సంబంధించిన ఆధారాలు (ప్రతులు, దరఖాస్తులు, అర్హత పత్రాలు) కావాలంటే అందించడానికి సిద్ధంగా ఉన్నాము. న్యాయం చేయవలసిందిగా, తక్షణ విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆర్ అండ్ ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆర్. యన్ రాజా. జేఏసి సభ్యులు డిఎం ఓబులేష్ యాదవ్. అప్ప భాస్కర్. సుబ్బరాయయుడు, ఎదురు బాబు. జగన్ నాయక్, గోపి, పాల్గొన్నారు



## ప్రతి ఇంటికీ బాకీ కార్డు

### కాంగ్రెస్ నాయకులని నిలదీయాలి మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి అక్టోబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లి, భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికీ ఆయన అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు మనకి పడ్డ బాకీ గురించి ఈ కార్డుల్లో వివరించామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 60 నెల కాల వ్యవధిలో 22 నెలలు కాలం అయిపోయిందని, మిగిలిన 38 నెలలు మాత్రమే సమయం ఉందని, ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఓట్ల రూపంలో ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని కోరారు. ఆయన వెంట భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారమై అలరారుతున్న ఆధ్యాత్మిక వైభవం

## కోరిన కోర్కెలు తీర్చుతున్న అహెూబిల నవ నారసింహ పుణ్యక్షేత్రం.

**సిరివెళ్ల పల్లె వెలుగు** దట్టమైన నల్లమల అడవిలో కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారమై అలరారుతున్న ఆధ్యాత్మిక అమ ృతవాహినినిలా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్య క్షేత్రం అహెూబిల నవ నారసింహ క్షేత్రాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహెూబిలం గ్రామం నందు వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అవతార విశేషాలు:-శ్రీ మహావిష?వు వైకుంఠ ద్వార పాలకులు జయ విజయులు శ్రీమహావిష?వు దర్శనార్థం వెళ్లిన సనక సనంధాదమునులను జయ విజయులు అడ్డగించిరి,కోపముతో మునులు జయ విజయ లను శపించరి, శాప విమోచనార్థం మహావిష?వును వేడుకోగా మూడు యుగములు నాతో శత్రువుగా ఉండి నా దరికి చేరుదురా లేక ఎల్లవేళలా నాకు దూరంగా ఉందురా కోరుకోమనగా? శత్రువులు గానే ఉండి త్వరగా మీ దరికి చేరుదమని వేడుకొనురి, ఆ విధముగా క ృతయుగము నందు హిరణ్యాక్ష ,హిరణ్యకశిపులుగా జన్మించిరి, కొద్దికాలంనకు హిరణ్యక్షుని బాధల నుండి కాపాడమని మహావిష?వును దేవతలు వేడుకోగా మహావిష?వు వరాహరూపముతో హిరణ్యక్షని వధించెను, తన సహెూదరుని సంహరించినాడని కోపంతో హిరణ్యకశిపుడు గొప్ప తపస్సు చేసి బ్రహ్మ దేవునితో వరము పొందెను. వర గర్వం చేత హిరణ్యకశిపుడు ముల్లోకములందు హరినామ సంకీర్తన చేయు వారినందరినీ హింసించెను, ఈ విషయమై దేవతలందరూ మహావిష?వును వేడుకోగా వారికీ అభయమిచ్చి మహావిష?వు భూలోకమునకు వచ్చి అహెూబిల క్షేత్రమునకు 30 కిలోమీటర్ల దూరంలో ప్రస్తుత జ్యోతి క్షేత్రం నందు "జ్యోతి" రూపముగా వెలుగుచుండెను, భూలోకము నందు హిరణ్యకశకుడు శ్రీశైలం పూజా మందిరముగాను అహెూబిలం సభ మంటపముగాను ఏర్పాటు చేసుకొని పరిపాలన చేసుకొనుచుండెను ,కొద్దికాలంనకు హిరణ్యకశిపునకు ప్రహ్లాదుడు జన్మించడం జన్మించినప్పటి నుండి హరినామ స్మరణ చేయటం హరి అంటే గిట్టని హిరణ్యకసపుడు ప్రహ్లాదుని ఎన్నో బాధలు పెట్టడం ఎన్ని బాధలు పెట్టినను ప్రహ్లాదునకు ఏమీ కాకపోవడం దీనికి కారణమేమని ప్రహ్లాదుడిని ప్రశ్నించగా ఆ శ్రీ హరే నన్ను రక్షించుచున్నాడని పలుకగా ఎక్కడున్నాడు నీ హరి వైకుంఠం వదిలి ఎక్కడ దాక్కున్నాడు తెలియట్లేదు నా కడుపున పుట్టినందుకు ధన్యుడవైతావు హరి ఎక్కడున్నాడో చూపించు అని ప్రహ్లాదుని ప్రశ్నించగా!జ్యోతి క్షేత్రం నందు ఉన్న మహావిష?వుకు సందేహం వచ్చెను భక్తుడైనటువంటి ప్రహ్లాదుడు నన్ను ఎక్కడ చూపిస్తాడో చూపించిన చోటా లేకపోతే భక్తునికి విలువ ఉండదు భగవంతుడైనటువంటి మహావిష?వుకు విలువ ఉండదని అహెూబిలం చుట్టూ గాలి ఉన్న ప్రతి చోట అణువణువునా శ్రీమహావిష?వు వెలసి ఉండెను అందువలననే భక్తుడైనటువంటి ప్రహ్లాదునికి మాత్రమే మహావిష?వు కనిపించుచుండెను తక్షణమే ప్రహ్లాదుడు ఆ హరి విశ్వమంతా వ్యాపించి ఉన్నారు ఆయన లేని చోటు లేదు అని సమాధానమిచ్చెను (ఈ చర్చ అంతయు అహెూబిల క్షేత్రంనకు 5 కిలోమీటర్ల దూరంలో గల ఉగ్రస్తంభం అను ప్రదేశం నందు సభా మంటపములో జరిగినది) అటులనైతే ఈ సభా మంటపము నందు స్తంభమునందు కూడ కలడా నీ హరి అని హిరణ్యకశిపుడు ప్రశ్నించగా ? ఉన్నారని సమాధానమిచ్చెను తక్షణమే సభ మంటపంనందులే స్తంభమును హిరణ్యకశిపుడు గద కొట్టగా శ్రీమహావిష?వు నరుడు సింహము రెండూ కలిపి నరసింహుడై రాత్రి గాక పగలుగాక సాయంకాలం వేళ భూమిపై గాక ఆకాశంలో గాక కోటకు గడప పైన తన తొడల పైన పరుండ పెట్టుకుని ఆయుధములు గాక చేతి గోర్లతోటి (శ్రీ నరసింహస్వామి తొడలపైకి తీసుకోక ముందు వరకు చావు లేదనే భ్రమలో ఉన్న హిరణ్యకసపుడు తొడల పైకి తీసుకున్న తక్షణమే హిరణ్యకశివునికి చావు తప్పదని తన మనసుకు అగుపించిన తక్షణమే హిరణ్యకశపుని ప్రేవులు హరినామ స్మరణ చేయును) తక్షణమే శ్రీనారసింహస్వామి హరినామ స్మరణ చేసినా మాత్రము చేతనే ప్రీతిగా హిరణ్యకశివుని పొట్టను చీల్చి ఆయన ప్రేవులను పూలమాలగా ప్రీతిగా ధరించెను, శ్రీ నారసింహస్వామి రక్తము చేతులు కడుకొనుటకు ఆకాశము నుంచి గంగాదేవి భువికి వచ్చెను ఆ గంగాదేవి పేరే భవనాసిని నది గా పిలుస్తారు, ఈ భవన సినీ నది జ్వాలా నరసింహస్వామి సన్నిధానం పైనుంచి ప్రవహిస్తూ ఎగువ ఆహ్వానం మీదుగా ప్రవహించును భవనాసిని అంటే పాప నాశనం అని అర్థం శ్రీ జ్వాల నారసింహస్వామి వెలసిన పర్వతం పేరు అచలచ్ఛాయ మేరు పర్వతం ఈ పర్వతం గరుడాద్రి వేదాద్రి కొండలకు నడుమ కలదు, హిరణ్యకశపని సంహారానంతరం దేవతలందరూ వేడుకున్న శాంతించని శ్రీ నారసింహుడు ప్రహ్లాదుని కోరిక మేరకు ఎగువ అహెూబిలం నందలి గరుడాద్రి కొండన స్వయంభువు గా వెలసేను, తదనంతరం శ్రీ నరసింహ స్వామి ఈ విశ్వమంతా సంచరించుతూ ఒక్కో సమయంలో ఓ మునులకు భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలు తీరుస్తూ( కదిరి యాదగిరిగుట్ట మంగళగిరి సింహాచలం అంతర్వేది పెంచలకోన మట్టపల్లి వేదాద్రి...) శ్రీ నారసింహస్వామి దర్శనమిచ్చెను, శ్రీ నరసింహ స్వామి జన్మస్థలం అహెూబిలం, శ్రీశైలం మహానంది అహెూబిలం తిరుపతి ఈ ఫారెస్ట్ అంతయు నల్లమల ఫారెస్ట్ ఈ ఫారెస్ట్! శ్రీమహావిష?వు వైకుంఠంలో మహాలక్ష్మితో ఆదిశేషువు పానుపుపై ఏ విధముగా పాద సేవ చేయించుకొనచు ఉండునో అదే ఆకారంలో శ్రీశైలం మల్లికార్జునుడు ఆదిశేషువు తోక మధ్యలో అహెూబిలం శ్రీ నరసింహ స్వామి మహాలక్ష్మితో వేంచేసినట్టుగాను తిరుమల ఏడుకొండలు ఏడు శిరస్సులు గాను ఆదిశేషువు తల అదే ఆకారంలో ఫారెస్ట్ వారి ప్లాన్ చూసిన ను అదేవిధంగా కనిపించును అందువలననే ఈ ప్రదేశమును వైకుంఠముతో సమానంగా చెప్పుదురు, అహెూబిలం అహెూ అనగా ఆశ్చర్యం బిలం అనగా గుహ లేక లోయ ఎగువ అహెూబిలం నందు చుట్టూ కొండలు మధ్యలో బిలమార్గం పైన శ్రీ నారసింహుడు ఆసీనుడై ఉండుటవలన అహెూబిలేశ్వరుడు గా నరుడు సింహ రూపముతో కలిపి హిరణ్యకశివుని సంహారము చేసినందున అహెూబలేశ్వరుడు గా శ్రీ స్వామివారి నామధేయం, ఎగువాహెూభిలం నందు భవనాసినీనదే తీరమున స్నానమాచరించి తూర్పు ద్వారమున దర్శనమునకు వెళ్లి శ్రీ నరసింహ స్వామి గరాలేయమునకు ముందుగానే చిన్న గుహలోపల శివలింగం శ్రీ నరసింహుడు శ్రీ సీతారాములు మనకు దర్శనమిచ్చేదరు, శ్రీ నరసింహ స్వామి ఉగ్రరూపం చాలించమని మహాశివుడు ఉగ్రం వీరం మహావిష?ం జ్వలంతం సర్వతో మ ృగం న ృసింహం భీషణం భద్రం మ ృత్యుం మ ృత్యుం నమామ్యహం ప్రార్థించెను, త్రేతా యుగములో శ్రీరామచంద్రుడు సీతామాత అన్వేషణకు వెలుతు శ్రీ అహెూబిలం నరసింహస్వామి ని దర్శించి పంచామ ృత స్తోత్రం పఠించి దర్శనానంతరం కూర్చున్న శ్రీరామచంద్రునికి శ్రీ ఆంజనేయ స్వామి ద్వారా సీతామాత అమ్మవారు లంకలో ఉన్నారని వార్త తెలిసినది దీనికి ప్రతీకగా శివలింగం సీతారాములను ప్రతిష్టించారు శ్రీ నరసింహ స్వామి వారిని త్రేతా యుగములో శ్రీ రాముడు ద్వాపర యుగంలో పాండవులు కలియుగంలో వెంకటేశ్వర స్వామి , భగవత్ రామానుజులు ఆదిశంకరాచార్యులు,ఆల్వార్లు,.. శ్రీ స్వామివారిని దర్శించిరి, శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం ఈ స్వాతి నక్షత్రం రోజున నవనారసింహస్వామి సన్నిధుల యందు అభిషేకం దిగువ అహెూబిలం నందు సుదర్శన హెూమం మరియు ఏకాదశి అమావాస్య పౌర?మి స్వాతి ఏకాదశి తిధుల యందు పర్వదినముల యందు దిగువహెూబిలం నందు శ్రీ స్వామి వారికి అభిషేకం నిర్వహించబడును, 1).శ్రీ జ్వాల నరసింహస్వామి:- ఎగువ అహెూబిలం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో వెలసిన క్షేత్రం ఇక్కడ హిరణ్యకశిపుని సంహారం చేసిన స్థలం ఇక్కడ రక్త గుండం కలదు, ఈ తీర్థమును కనులతో వీక్షించిన ఎరుపుగాను చేతులకి తీసుకున్న తెల్లగ గాను మనకు కనిపించును ఆచలచ్ఛాయ మేరు పర్వతం దిగువన శ్రీ స్వామి వారు వెలసి ఉండెను, 2).శ్రీ అహెూబిల నరసింహ స్వామి హిరణ్యకశిపుని సంహారానంతరం ప్రహ్లాదుని కోరిక మేరకు గుహలోపల స్వయంభుగా శ్రీ స్వామివారు వెలసెను, 3) శ్రీ మాలోల నరసింహస్వామి :- ఇక్కడ శ్రీ స్వామి వారు శ్రీ లక్ష్మీ అమ్మవారు సమేతంగా వెలసి ఉండెను మా అంటే లక్ష్మి, లోల అంటే ప్రియమైన వారు అని అర్థం శ్రీ స్వామి వారు వేదాద్రి కొండపైన వెలసి ఉండెను 4)శ్రీ క్రోడా %శీతీ% వరాహ నరసింహస్వామి శ్రీ స్వామి వారు వేదాద్రి కొండకు దిగువన వెలసెను. 5)శ్రీ కారంజ నరసింహస్వామి :- త్రేతా యుగము నందు శ్రీరామచంద్రమూర్తి స్వామి తో అహెూబిలం వచ్చిన ఆంజనేయ స్వామి ఈ ప్రదేశం నందు మహా కానుగ వ ృక్షం కింద గొప్ప తపస్సు చేయగా నరసింహ స్వామి దర్శనమిస్తే లేదు నా రాముడు శాంతమూర్తి రూపంలో దర్శనం కావాలని కోరుకోగా నరసింహస్వామి శంఖు చక్రము విల్లంబులను ధరించి త్రినేత్రముతో స్వామివారు దర్శనమిస్తూ శ్రీనారసింహుడు శ్రీరామచంద్రుడు ఒక్కరేనని శ్రీ స్వామివారి నేత్రము ద్వారా చూపించేను, కానుగ చెట్టు కింద తపస్సు ఫలితముగా నేత్రములో అవతారములన్నీ చూపించుట చేత శ్రీ కారణజనారసింహస్వామిగ పేరుగాంచేను. 6)శ్రీ భార్గవ నరసింహస్వామి:- త్రేతా యుగమున పరశురాముడు క్షత్రియులందరిని సంహరించి ఈ సన్నిధానమునందుగల అక్షయ తీర్థమునందు తీర్థ ప్రవాహమును తన చేతులతో అడ్డగించి స్నానమాచరించి ఈ ప్రదేశం నందు తపమాచరించెను ఫలితముగా నారసింహస్వామి దశావతారంలతో దర్శనం ఇవ్వగా లేదు చిన్న బాలుడైన ప్రహల్లాదునికే హిరణ్యకశిపుని సంహారం చేయు విధమును చూచుటకు శక్తినిచ్చితివి కావున అదే విధముగా నాకు హిరణ్యకశివుని సంహారం ఏ విధముగా ఉన్నదో ఆ దర్శనం కావాలని కోరెను, అదేవిధంగా దర్శనమిస్తూ నీకు ఏ వరము కావలెను కోరుకోమనగా ఇక్కడ వచ్చే భక్తులు నా పేరు మీద మీ దర్శనం చేసుకొనవలెను అని కోరెను అదే విధముగానే భార్గవ రాముడు అన్న, పరుశురాముడన్న రెండు ఒకటే ఆ విధముగా భార్గవ నారసింహస్వామి అనియు మరియు బాల ఉగ్ర నరసింహ స్వామి గా పేరు ఉందేగా పిలవబడును.. . 7).యోగానంద నారసింహస్వామి :- వేదాద్రి పర్వతమునకు చివరన శ్రీ స్వామి వారు వెలసి ఉండెను హిరణ్యకశిపుని సంహారానంతరం రాజ్య పరిపాలన తెలియని ప్రహ్లాదునికి శ్రీ స్వామివారే యోగాసనంలో ఆసీనుడై రాజనీతి శాస్త్రం లను బోధించెను యోగానంద నారసింహస్వామిగా వెలుగొందెను, 8) చత్రవట నారసింహస్వామి :- ఇద్దరు గంధర్వులు ఆకాశమార్గమున వెలుతూ ఈ ప్రదేశము శ్రీ




నారసింహ స్వామి సన్నిధని తెలిసి ఈ ప్రదేశం నందు గానము చేయగా వారి వెనుక మహా వటవ ృక్షం కింద వారి గానమునకు తాళం వేయుచు ఆసీనుడై ఉన్నందున చత్ర వట నారసింహస్వామిగా వెలసెను. 9) శ్రీ పావన చెంచులక్ష్మి నారసింహస్వామి :- ఈ ప్రదేశము చెంచుగూడెం నివాసం,శ్రీ స్వామి వారు చెంచులక్ష్మి అమ్మవారును వివాహం చేసుకున్న ది ఇక్కడే వివాహనాంతరం చెంచువారు మాంస ప్రియులై విందుగా భోజనం చేసినారు అంతే తప్ప ఇక్కడ ఎటువంటి జంతుబలికి స్థానం లేదు, ఈ ప్రదేశమునందే భరద్వాజముని గోహత్యా పాథకం నివ ృత్తికి తపస్సు చేయగా శ్రీ స్వామి వారు అభయమిచ్చెను. దిగువ అహెూబిలం :- కలియుగమున శ్రీ వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవారు కళ్యాణ మహెూత్సవమునకు ముందుగా చేసిన ప్రసాదములను శ్రీ ఎగువ అహెూబిల ఉగ్ర నరసింహ స్వామీ వారికి సమర్పించుటకు వెళ్లగా ఎగువ అహెూబిలం నందు శ్రీ స్వామి వారు ఉగ్రరూపంలో గలరని బ్రహ్మెూత్సవములు జరుపుకొనుటకు వసతి సౌకర్యముగా లేదని దిగువ సన్నిధానం గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిష్టించి స్వామివార్లకు ప్రసాద నివేదన గావించి తదనంతరం తిరుమల వెళ్లి పద్మావతి అమ్మవారిని పరిణయమాడెను. శ్రీ అహెూబిల మఠం ఆవిరావం :- కాకతీయుల కాలమున ప్రతాపరుద్ర మహారాజు ప్రతినిత్యము ఉదయముననే ఒక బంగారు శివలింగమును తన స్వహస్తములతో తయారుచేసి పూజ చేసిన తర్వాత శివలింగమును ఉత్తమ బ్రాహ్మణులకు దానముగా ఇచ్చేవాడు యధావిధిగా ఒకానొక దినమున అహెూబిలమునకు అహెూబిలమునకు 30 కిలోమీటర్ల దూరంలో రుద్రవరం ను గ్రామమునందు విడిది చేసి ఉదయముననే శివలింగమును తయారు చేయుటకు ప్రయత్నించంతయారు చేయుటకు ప్రయత్నించగా శివలింగాకారము రాకుండా లక్ష్మి నరసింహ స్వామి రూపము ఆవిరవించెను, అయోమయంలో ప్రతాపరుద్రమహారాజు ఉపవాస దీక్షతో ధ్యానంలో ఉండగా లక్ష్మీ నరసింహ స్వామి వారి స్వయంగా ఈ విధంగా ఉపదేశించెను శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అహెూబిలం దగ్గరలో కలదు అందు శ్రీ స్వామి వారు నవ నరసింహలుగా వెలసి ఉన్నారు కావున మీరు అహెూబిలం వెళ్లి నవ నారసింహులను దర్శించి ఎగువ దిగువ గరాలేయములను పునర్నిర్మాణము గావించమని తెలిపెను, తక్షణమే ప్రతాపరుద్ర మహారాజు అహెూబిలం చేరి నవనాశములను దర్శించి ఎగువ దిగువ ఆలయాల గర్భాలయములను పునర్ నిర్మాణము గావించి తన స్వహస్తములలో ఆవిరవించిన స్వర? లక్ష్మీనరసింహస్వామిని ఎవరికి సమర్పించాలని ధ్యానము చేయగా శ్రీ స్వామి వారు ఏ విధముగా సెలవిశ్రీ స్వామి వారు ఏ విధముగా సెలవిచ్చెను మైసూర్ రాష్ట్రం నందు మేల్కోటే అను గ్రామమున 16 సంవత్సరముల వయసుగల శ్రీనివాసచార్యులను బాల బ్రాహ్మణుని అహెూబిలం ఆహ్వానించి సన్యాసం స్వీకరించిన తదనంతరం శ్రీ అహెూబిలం పీఠాధిపతిగా పట్టం కట్టించి శ్రీ స్వర? లక్ష్మీనరసింహస్వామిని సమర్పించమని చెప్పెను, యధావిధిగా మైసూర్ రాష్ట్రం నందున్న 16 సంవత్సరముల బాలుడు లాంటి మహర్షిని అహెూబిలం ఆహ్వానించి ఈ కార్యక్రమం జరుపుకొనుటకు ఎగువ అహెూబిలం భవనాసినేనది తీరమునకు చేరగా ఈ కార్యక్రమమునకు ముందుగా ఎవరైనా సన్యాసం స్వీకరించాలంటే ఒక సన్యాసి ద్వారానే సన్యాసం స్వీకరించవలెను ఆ విధముగా ఆ ప్రదేశమునందు ఆ సమయములో ఆ బ ృందములో ఎవరు సన్యాసి లేనందు చేత ఆ బ ృందమంతా కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఒక యతి అనగా సన్యాసి రూపములో ప్రత్యక్షమై ఆ కార్యక్రమమును పూర్తి గావించి ఆ 16 ఏళ్ల బాలులంటే మహర్షి ఆయనకై ఆయనే ఏద్దైనా చేయగలిగే శక్తులను శ్రీ స్వామివారి ప్రసాదించి అందరి ముందుగానే మటుమాయమైనారు అప్పటినుండి ఇప్పటివరకు ఈ దేవస్థానమునకు అహెూబిలం మఠం పీఠాధిపతులు ఒకరి తరువాత ఒకరు ప్రస్తుతం 46వ పీఠాధిపతులుగా శ్రీ స్వామివారికి సేవలు చేయుచున్నారు , గత సుమారు 600 సంవత్సరముల కిందట అహెూబిలం ఆరోవ పీఠాధిపతి అయిన షష' పరాంకుశ యతేంద్ర మహాదేశికన్ జీయర్ వారు తురస్కుల దండయాత్రల నుండి మన దేవస్థానమును కాపాడి దేవస్థాన నిధులను తీసుకొని బిల మార్గమునందు ప్రవేశించెను,ఈ విధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య చరిత్రను తెలుపుతూ.,.. శ్రీ స్వామివారి పాదదాసుడు,,,చింతల .నరసింహుడు..

# ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజల దుస్థితి!



**బద్వేల్ అక్టోబర్ 6 పల్లె వెలుగు** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్‌లో ఉన్న భాష్యం స్కూల్‌కు వెళ్లే దారి ప్రజలకు నిత్యవేదనగా మారింది. ప్రభుత్వం ఆ రోడ్డును మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ లెవెల్ చేసిన తర్వాత పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రహదారి దారుణ స్థితికి చేరుకుంది. ఇటీవలి వర్షాల కారణంగా రోడ్డంతా బురదమయంగా మారి, నీరు నిల్వవడంతో విద్యార్థులు మరియు వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్‌కు వెళ్లే చిన్నపిల్లలు, బైక్‌పై వెళ్లే తల్లిదండ్రులు పడి గాయపడిన సంఘటనలూ చోటుచేసుకున్నాయి. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఈ దారి దాటడం ప్రజలకు అసాధ్యమవుతుండటంతో, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, రహదారి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను ఈ వీధి ప్రజలు కోరుతున్నారు.

# నేడు ఆశాల వేతనాలు పెంచి, వారి సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ల కు వినతి




**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 06, పల్లె వెలుగు** ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఆశాడే సందరేగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ఆశాలకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కలిపిస్తామని, సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు. అధిక పని ఒత్తిడి వలన ఆశా కార్యకర్తల అనారోగ్యానికి గురై మానసిక వేదనతో మ ృతి చెందుతున్నారని, సర్వీసులో ఉండి మ ృతి చెందిన ఆశా కార్యకర్తలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఆశా ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలాగే హెల్త్ కార్డులు, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా ఇవ్వాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు, వేతనంలో సగం పెన్షన్, ఇప్పటివరకు రిటైర్మెంట్ అయిన ఆశా కార్యకర్తలకు వ ృద్ధాప్య పెన్షన్, వితంతువులైన ఆశాలకు వితంతు పెన్షన్, 5 జి సిమ్ తో సెల్లు, పెండింగ్లో ఉన్న లెప్రసీ, కరోనా, టిబి అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన ఆశా కార్యకర్తలకు మట్టి ఖర్చులు 20 వేల రూపాయలు, ఏఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఆశా సర్వీసును పరిగణలోనికి తీసుకుని ఏఎన్ఎం పోస్టుల భర్తీలలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి పదవోన్నతి కల్పించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్న మండల కేంద్రాలలో ఆశా వర్కర్లకు ఇంటి స్థలము ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశాలకు తల్లికి వందనం గురించి చర్చించి ఇస్తామని ప్రకటనచేసి ఉన్నారని తక్షణం ఆశాలకు తల్లికి వందనం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్లీన్ చేయాలని, పారిశుద్ధ్య పనులు చేయాలని అధికారులు చెప్పడాన్ని వారు తప్పుపట్టారు. జిల్లాలో గవర్నమెంట్ ఉత్తర్వులు లేనప్పటికీ మైదుకూరు మండలం క ృష్ణా?పురం సెంటర్ నందు పేస్ రికగ్నేషన్ విధానం అమలు చేస్తున్నారని తక్షణ ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆశాలకు 3500 వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదని తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించని యెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ, జిల్లా కోశాధికారి సి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 06 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఎద్దుల శ్రీరాములు జిల్లా స్థాయి ఉత్తమ పారిశుద్ధ కార్మికునిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయి ఉత్తమ పారిశుధ్య కార్మిలుగా నేరెళ్ల సల్మాన్, కొమ్ము శ్రీనివాసులు, గని శివలింగం, దొర్నిపాటి లింగమయ్య లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించి, గాంధీ జయంతి కీ అందించింది. వారందరిని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో కార్మికులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందరేగా ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించడం జరిగిందన్నారు. స్వఛతే సేవా కార్యక్రమాల్లో వారు చక్కని ప్రతిభ చూపినందుకు అవార్డు అందుకోవడం హర్షంనీయం అన్నారు. వారిని నేడు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల తరుపున సన్మానించుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు,

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య.



**కేసముద్రం, అక్టోబర్ 06 పల్లె వెలుగు** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండలం లోని పీక్లా తండాలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం పీక్ల తండాకు చెందిన గుగులోత్ భాస్కర్(40) వ్యవసాయం చేస్తూ తన ఇద్దరు అనునతనికి ఇద్దరు కుమారులను చదివిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి పీక్ల తండ శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు డబ్బులు సరిపోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం రాత్రి అందరూ భోజనం చేసి పడుకోగా, తెల్లవారి జామున 5 గంటలకు భాస్కర్ భార్య సరిత లేచి చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టంలో ఆమె చీరతో ఉరి వేసుకుని ఉన్నాడని భాస్కర్ భార్య గుగులోత్ సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు ఎస్ఐ కాంతి కిరణ్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బూర్జువా పార్టీలను ఓడించండి.

## ప్రజా పాలన కోసం ఎంసీపీఐ అభ్యర్థులను గెలిపించండి. జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య

**కేసముద్రం, అక్టోబర్ 06( పల్లె వెలుగు** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లాంటి బూర్జువా దోపిడీ వర్గ పార్టీలను ఓడించాలని ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజిలో సోమవారం ఉల్లి ప్రతాప్ అధ్యక్షతన ఎంసీపీఐ మహబూబాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పానుగంటి నర్సయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మూడు జెడ్పీటీసీ స్థానాల్లో, పది ఎంపీటీసీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మళ్లీ బూర్జువా పార్టీల వంచనలకు లోనవకూడదని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు అవినీతి, ధన ప్రభావం, మితిమీరిన ఎన్నికల ఖర్చులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా స్థానిక సంస్థలు మారాలంటే ప్రజాపక్ష పార్టీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిధులు పేదల అభివ ృద్ధికి కాకుండా నేతల జేబుల్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణ చేశారు. రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించగల శక్తి ప్రజా పోరాట పార్టీ అయిన ఎంసీపీఐకే ఉందని నర్సయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకే తాను గుడ్డలని వ్యాఖ్యానించారు. కేసముద్రం మండలం ఎంసీపీఐ బలమైన కోటగా మారాలని, ప్రతి కార్యకర్త గ్రామ గ్రామానికి వెళ్లి




ప్రజలను చైతన్య పరచాలని కార్యకర్తలకు సూచించారు. యువత, మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో ప్రజా పాలనను నెలకొల్పడమే తమ పార్టీ లక్ష్యమని నర్సయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మద్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్, ఇరుప ప్రియాంక, బానోతు లాలు, బానోతు సుగుణ, సపావట్ లింబ, వాంకుడోత్ మొగిలి, వాంకుడోత్ శ్రీను, శివనాధుల శ్రీను, గుగులోతు కిషన్, గొల్లపల్లి ఎల్లమ్మ, ఎడ్ల శ్రీను, అజ్మీరా చందు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 పై అందరూ అవగాహన పెంచుకోవాలి

**రాష్టానికి 8వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా ఆ మేరకు ప్రజలు లాభపడతారనే ఆనందం ఉంది.... స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.... రావులపాలెంలో జరిగిన జీఎస్టీ 2.0 అవగాహన సభలో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు.....**



రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 పల్లె వెలుగు జీఎస్టీ 2.0 పై అందరూ అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం వేమన రెడ్డి కళ్యాణ మండపంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ2.0 అవగాహన సదస్సులో ఆయన జె.సి నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కల్సి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పాలు, పాలపదార్థాలు, క ృషి ట్రాక్టర్లు తదితర వస్తువులపై గతానికి ఇప్పటికీ జీఎస్టీ ఎంత మేరకు తగ్గిందో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహనా సదస్సును ప్రారంభించారు. సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రకరకాల పన్నులు ఉండేవని, రాష్ట్రానికి, రాష్ట్రానికి ఈ పన్నుల వ్యవస్థ వేరువేరుగా ఉండేదని, దేశవ్యాప్త పన్ను సంస్కరణలలో భాగంగా వ్యాట్ వచ్చిందని, ఆ పై దేశమంతా ఒకే పన్ను నినాదంతో జీఎస్టీ వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ఊపు రావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం కోల్పోతున్నామని, అయితే ఆనందంగా ఆ ఆదాయాన్ని కోల్పోతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. ఆ ప్రయోజనాలు ప్రజలకు చేరాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివ ృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గతంలో 5%,8%,12%,18%,28% వంటి ఐదు రకాల స్లాబులు ఉండేవని, ఇప్పుడు కేవలం 5%,18% స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలియజేశారు. 28% పన్ను అంటే వందకు 28 రూపాయలు పన్ను ఉండేదని, అత్యధిక శాతం ఉన్న 28% పన్ను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి పాలు, పన్నీరు, డ్రిప్, బయో పెస్టిసైడ్స్, యంత్ర పరికరాలు వంటి వాటిపై పన్ను గణనీయంగా తగ్గిందని దానితో వాటి ధరలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు. క ృషి ట్రాక్టర్ మీద రూ.16,500 ధర తగ్గుతుందని తెలిపారు. టెలివిజన్ మీద రూ.3,500 నుంచి ఆ పైన ధరలు తగ్గుతున్నాయని తెలిపారు. చిన్నకార్ల మీద రూ.70వేల వరకూ ధరలు తగ్గుతున్నాయన్నారు. సెలూన్, బ్యూటీ ఇండస్ట్రీ పై పన్నులు సైతం 5శాతానికి దిగివచ్చాయని తెలిపారు. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, స్పాలు మొదలైనవాటిపై తగ్గిన పన్నుల వల్ల ఏడాదికి ఒక కుటుంబానికి రూ.8,500లు ఆదా అవుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబీకుడు ఒక మోటారు సైకిల్ కొనుగోలు చేస్తే రూ.8వేల వరకూ ధర తగ్గుతుందన్నారు. ఇలా ప్రతీ వస్తువు మీద ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ2.0పై అవగాహన పెంచుకోవాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమని ఆయన వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఫలితాలు సామాన్యులకు చేరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి,ఆకుల రామక ృష?,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం మరియు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, పల్లె వెలుగు జిల్లాలో 'సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్' కార్యక్రమంపై జిల్లాలోని అన్ని గ్రామ సమాఖ్య, గ్రామ/వార్డ్ సచివాలయంలో అవగాహన కార్యక్రమాలు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి సోమవారం సాయంత్రం 'సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్' మొదటి రెండు దశలలో చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్ అధికారులతో టెలి కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ఫలాలు సమాజంలోని ప్రతీ కుటుంబానికి తెలిసేలా అవగాహన కలిగించాలని, దీనిపై ముద్రించిన కరపత్రాలను సచివాలయ స్థాయిలో ప్రతీ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ సమాఖ్య, గ్రామ/వార్డ్ సచివాలయాల పరిధిలో జీఎస్టీ తగ్గింపు ద్వారా నెలకు ప్రతీ కుటుంబానికి ఏ వస్తువుపై ఏ మేరకు ఆదా అవుతుందో తెలియజేసేలా అవగాహన కార్యక్రమంతో పాటు ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్దేశించిన విధంగా చేపట్టవలసిన అవగాహన కార్యక్రమాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు , ప్రభ ృతులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు.



కేసముద్రం, అక్టోబర్ 06 పల్లె వెలుగు సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.మురళీ నాయక్ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావ్ పూలే కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి నాయకు లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మండల కేంద్రంలో జ్యోతి రావు పూలే సెంటర్ నందు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదినం సందరరేగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, నరేటి కొమరయ్య, శంకర్, రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్, మాజీ ఉప్పసర్పంచ్ రఫీ, గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు, చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కి,బిఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్, ఆంగోత్ బాల, హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్, మాజీ సర్పంచ్ దాసు, ఎండీ నవాజ్ అహ్మద్, సామల నరసయ్య, శ్రీను, అరుణ్, మహేష్, అజిత్ రెడ్డి, సురేష్, ఎండీ సమీర్, హరి క ృష?, అభి, పాల ముకేష్, ఎండీ రఫీ, యుగేందర్, కనుకుల రాంబాబు, భాష, బాధ్య, రామ్ రెడ్డి, కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య, కొలిపాక వెంకన్న, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంది







**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

**స్వచ్ఛత మన సంస్కృతి నాగరికతలతో ఒక భాగంగా ఉండే విధంగా అలవ రుచుకోవాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 6, పల్లె వెలుగు ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా పరిశుభ్రతలో భారతదేశం తలమానికంగా నిలిపేందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు సోమవారం జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్వఛ్ఛ్ ఆంధ్ర అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, క ృష? బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ స్వఛతే విషయంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలు చెప్పుకునే అంత మార్పు ప్రజల సహాయ సహకారాలతోనే సాధ్యమన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని దీనితోపాటు పరిశుభ్ర భారత్ అనేటువంటి ఆరోగ్యవంతమైన భారతదేశం కావాలన్నారు. గ్రామీణ స్వరాజ్యం కావాలి, భారత దేశంలో మార్పు రావాలి, భారత దేశంలో స్వఛతే అనేటువంటి నినాదాన్ని ఆ రోజుల్లోనే ప్రారంభించిన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. 2014 లో భారత్ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన తరువాత అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు స్వఛభారత్ ఉద్యమానికి పెద్ద ఎత్తున దేశంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పరిశుద్ధ భారతదేశం కావాలి, దీనికి ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావాలనే టటువంటి ఆలోచన భారత ప్రధాని నరేంద్ర మోడీ చేయడం జరిగిందన్నారు. ఈ దేశంలో ప్రముఖ నాయకులు చాలా మంది స్వఛభారత్ కార్యక్రమం స్వీకరించి పెద్ద ఎత్తున పారిశుద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒక ఆరోగ్యవంతమైనటువంటి భారతదేశ నిర్మాణం జరగాలి, రాబోయేటువంటి భవిష్యత్ తరాలు వారందరికీ కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలని తీసుకున్నటువంటి కార్యక్రమం స్వఛభారత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వఛ్ఛ్ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో తీసుకురావడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గ్రామాలకి టెక్నాలజీ కనుగొనడం, అనేక వాహనాలను తీసుకురావడం జరిగిందన్నారు. స్వఛ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు దాదాపు చాలా విభాగాల్లో కొంతమందిని ఎంపిక చేసి అవార్డులను ఇచ్చేటటువంటి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రిలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వఛ్ఛ్ మున్సిపాలిటీలు, గ్రీన్ అంబాసిడర్లు, కొన్ని స్వఛరేద సంస్థలు, ఇలా పలు విభాగాల్లో ఎంపిక చేసి వారికి అవార్డులు ఇవ్వడం ద్వారా మరింతగా ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో అవార్డులకి రాష్టంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సన్మానించడం, ప్రోత్సహించడం ద్వారా రాబోయేటువంటి రోజుల్లో వారు మరింత ఉత్సాహంగా తీసుకుంటారని, వారు మిగతా వారికి మార్గదర్శకం కావాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం నినాదంతో మిగిలి పోకూడదనేటువంటి విషయాన్ని మనం అంతా కూడా గమనించాలిని, స్వఛతే భారతదేశంలో ఈ విధంగా ఉంటుంది అనేటువంటి విషయం ప్రపంచ దేశాలు చెప్పుకునేలాగా ఉండాలన్నారు. ఇవాళ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మిగతా దేశాలకు మార్గదర్శకంగా ఉండాలంటే ఉపన్యాసాల ద్వారా, నినాదాలు ద్వారా మాత్రమే సాధ్యం కాదు అనేటటువంటి విషయాన్ని ఈ సందరరేగా మనం అంతా కూడా గుర్తు తెచ్చుకొని, రాబోయేటువంటి రోజుల్లో ఈ విషయాన్ని మనం శ్రద్ధ చూపెట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు మన జిల్లా కలెక్టర్ రాష్టంలోనే సమర్థవంతమైన కలెక్టర్ గా నిలుస్తున్నారని, అన్ని జిల్లాల్లో యూరియా కొరత ఉంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో పశ్చిమగోదావరి జిల్లా మాత్రమే యూరియ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు ఈ సందరరేలో జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు.రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత స్వఛ్ఛ్ భారత్ పై సంకల్పించారని ఆ సంకల్పమే 10 సంవత్సరాల కాలంలో దేశంలో పారిశుధ్య పరిస్థితులలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. దేశంలో కిడ్నీ, లివర్ వ్యాధులు పెరిగిపోతున్నాయని ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తుందని వాటి నివారణకు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న సేవలకు మనమంతా రుణపడి ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నగరాన్ని మాట్లాడుతూ స్వఛ్ఛ్ భారత్ సర్వేక్షణ అవార్డ్స్ మాదిరిగానే, స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కూడా స్వఛతే కార్యకలాపాల్లో అదుతే ప్రదర్శన చూపిన వారిని గుర్తించి, అన్ని వర్గాలను స్వఛతే సూర్తేని అందించడానికి, ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయన్నారు. స్వఛతే మన సంస్క ృతి, నాగరికతలతో ఒక భాగంగా ఉండే విధంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రోజు స్వఛ్ఛ్ఆంధ్ర అవార్డ్స్ 2025 జిల్లా స్థాయి పురస్కార వేడుకను నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. స్వఛ్ఛ్ఆంధ్ర అవార్డ్స్ కేవలం పోటిగా కాకుండ చేయవలసిన స్వఛతే, స్థిరత్వం, గౌరవం తో కూడిన ఉద్యమం అని, ఇది ప్రతి మనిషి కలిసి కట్టుగా చేయాలన్నారు. మన ముఖ్యమంత్రి విజన్, పట్టుదల కారణంగా స్వఛ్ఛ్ఆంధ్ర ఆశయాలపై మన రాష్టం మొదటిసారి గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టల్స్, పరిశ్రమలు, తదితర 16 అంశాలలో రాష్ట్ర స్థాయి స్వఛతే సర్వే నిర్వహించడం జరిగిందని, ఇది భారతదేశంలోనే మొట్టమొదటిగా చేపట్టిన అపరిశుభ్రతపై సర్వే అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, హాస్పిటల్స్, పరిశ్రమలు స్వఛతే కోసం ప్రేరణ కల్పించుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. మనకి 490 గ్రామపంచాయతీలు ఉన్నాయని, వీటిలో 384 గ్రామపంచాయతీలలో వర్మీ కంపోస్ట్ కేంద్రాలను నిర్వహించుకుంటున్నాం అన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీలో మహిళలను భాగస్వాములు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గల ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలలో మొత్తం 44,572 కిలోల వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేయడం ద్వారా రూ.3,56,576/- ఆదాయం లభించిందనీ, అదనంగా 39,529 కిలోల ఘన వ్యర్థాలను విక్రయించుట ద్వారా రూ.2,76,703/- ఆదాయం వచ్చిందన్నారు. పురపాలక సంఘాల పరిధిలో స్వఛతేపై జనవరి నెలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. ఫిబ్రవరి నెలలో అన్ని మున్సిపాలిటీలు ఇంటి వద్దనే వ్యర్థాలు వేరుచేసి అందజేయడంపై ప్రజలకు అవగాహన కల్పించడం, మార్చి నెలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం వాటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించుకోవడం, సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు వాడకాన్ని మన జిల్లాలో నిషేధించి, మన కలెక్టరేట్ నుంచి మొదలుపెట్టుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, హెూటల్స్, రెస్టారెంట్స్ ఫంక్షన్ హాల్స్, వాణిజ్య సముదాయాలు, అన్ని బహిరంగ ప్రదేశాల్లోనూ ఈ యొక్క సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ అనేది ఉండకూడదని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తణుకు బాయ్స్ హై స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్న సందరరేలో గుహామిత్ర యాప్ ను ప్రారంభించడం కూడా జరిగిందన్నారు. ఖాళీ స్థలంలో మొక్కలు నాటించే కార్యక్రమాలను కూడా మన జిల్లాలో విస్త ృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని నిజమైన ప్రజా ఉద్యమంగా జరుపుకోవడానికి ప్రజలందరూ క ృషి చేయాలన్నారు. ప్రతి స్థానిక సంస్థ, ప్రతి పౌరుడు చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. స్వఛతే అంటే ఒక్క రోజు పని కాదని, ప్రతి రోజు మనం కలసి అనుసరించాల్సిన అలవాటు అని, దీని ద్వారా ఆరోగ్యవంత మైన, పచ్చని ఆంధ్రప్రదేశ్ రుపొందించగలమని కలెక్టర్ పిలుపునిచ్చారు. భీమవరం శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఏ ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయరాదని, చెత్తను తీసుకువెళ్లే వాహనం వచ్చినప్పుడు మాత్రమే వారికి అందించాలన్నారు. భీమవరం మున్సిపాలిటీ స్వఛ్ఛ్ మున్సిపాలిటీగా అవార్డు వచ్చినందుకు మున్సిపల్ కమిషనర్ను అభినందించారు. ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.ముందుగా తాడేపల్లి గూడెంకు చెందిన వీర్నాల గౌరి కళాబ ృందం పరిసరాల పరిశు భ్రత, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల పెంపకం పై ఇచ్చిన ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. భీమవరం జి. ఎల్.బి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పరిసరాల పరిశు భ్రతపై ఇచ్చిన సందేశాత్మక ప్రదర్శన ప్రశంసలు అందుకుంది.స్వఛ్ఛ్ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భీమవరం పురపాలక సంఘంతో లైన్స్ క్లబ్ సంయుక్తంగా స్వఛతే కార్యక్రమాల నిర్వహణకు అవగాహన ఒప్పందం( ఎం ఓ యు) చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి. భీమారావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖదిబ్ కైసర్ బానో, డిపిఓ ఎం రామనాథరెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్, కె. రామచంద్రారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్వఛ్ఛ్ఆంధ్ర అవార్డు గ్రహీతలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందన్న టీపీసీసీ చీఫ్**

**మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అన్న మహేశ్ కుమార్ గౌడ్**

**రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందని, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అని వ్యాఖ్యానించారు.కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అదుతే విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టికెట్ను బీసీలకు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై కూడా ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితిని బట్టి మిత్రపక్షాల అభ్యర్థులకు కూడా టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. సీపీఎం, సీపీఐ, తెలంగాణ జనసమితి అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులన్నింటిని భర్తీ చేస్తామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు తీర్పును తాము ముందుగా ఊహించిందేనని ఆయన అన్నారు. త్వరలో కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

## మావోయిస్టుల మందుపాతర పేలి ఏనుగుకు తీవ్ర గాయాలు

ఝార్ఖండ్లోని సారండా అటవీ ప్రాంతంలో బాధాకరమైన ఘటన చోటుచేసుకుంది. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చినట్లుగా భావిస్తున్న శక్తివంతమైన మందుపాతర (ఐఈడీ) పేలి, ఓ ఏనుగు తీవ్రంగా గాయపడింది. ఈ పేలుడు ధాటికి దాని కుడి ముందు కాలు ఛిద్రమై, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. పశ్చిమ సింగ్భూమ్ జిల్లాలోని సారండా అడవుల్లో ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. సుమారు 10 నుంచి 12 ఏళ్ల వయసున్న ఆడ ఏనుగు, నడవలేని స్థితిలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న విషయాన్ని స్థానిక గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు తెలియజేశారు. పేలుడు తీవ్రతకు దాని పాదంలోని కొన్ని భాగాలు తెగిపడి, మాంసం వేలాడుతూ కనిపించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులు, పశువైద్యుల బ ృందం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుంది.బాధతో ఉన్న ఏనుగు వద్దకు వెళ్లడం ప్రమాదకరమైనప్పటికీ, దాదాపు నాలుగు గంటల పాటు ఎంతో శ్రమించి దాని సమీపానికి చేరుకున్నారు. అనంతరం దానికి యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, ఇతర మందులతో ప్రథమ చికిత్స అందించారు. చికిత్స బ ృందానికి నాయకత్వం వహించిన పశువైద్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఆ ఏనుగు పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. దానిని సురక్షిత ప్రాంతానికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం" అని వివరించారు. అరటి పండ్లలో మందులు కలిపి అందించగా ఏనుగు వాటిని తిన్నదని, ప్రస్తుతం అటవీ సిబ్బంది దానిని 24 గంటలూ పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. గతంలోనూ సారండా అడవుల్లో ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇదే ఏడాది జూన్ 24న జరిగిన ఐఈడీ పేలుడులో గాయపడిన 'గాద్రు' అనే ఆరేళ్ల ఏనుగు చికిత్స పొందుతూ జూలై 5న మరణించింది. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే ఈ ప్రాంతంలో పదేపదే మూగజీవాలు బలికావడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. "అటవీ ప్రాంతాల్లో ఐఈడీలను గుర్తించి, నిర్వీర్యం చేయడానికి అన్ని ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలి" అని ఓ సీనియర్ అటవీ శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com